సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...






శనివారం 21, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు


# సింగరేణి కార్మికులకు దసరా కానుకగా 33 శాతం లాభాల బోనస్

ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి



- 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు రూ 4701 కోట్లు
- రూ.2,412 కోట్ల లో 33 శాతం(796 కోట్లు) లాభాల బోనస్‌గా ప్రకటనా
- రూ.2,289 కోట్ల తో సింగరేణి భవిష్యత్, వ్యాపార విస్తరణ ప్రణాళి కలు
- సగటున ఒక్కో కార్మికుడికి రూ 1లక్ష 90 వేల లాభాల బోనస్
- గతేడాది కన్నా రూ.20 వేలు అదనంగా చెల్లింపు
- తొలిసారిగా పొరుగు సేవల సిబ్బందికి లాభాల బోనస్
- సగటున రూ.5 వేల వరకు చెల్లింపు
- సింగరేణి కార్మికుల పనితీరును, సంస్థ ప్రగతిని కొనియాడిన సీఎం, డిప్యూటీ సీఎం
- ప్రభుత్వానికి సీఎండీ, కార్మిక సంఘాలు, అధికారుల సంఘాల కృతజ్ఞతలు


వివరాలు 2 లో..




# చైన్ స్నాచర్స్ బీభత్సం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఇద్దరు గుర్తుతెలియని దుండగులు పెనుబల్లి మండలంలో చైన్ స్నాచింగ్ కి పాల్పడ్డారు పెనుబల్లి మండలంలో ఇద్దరు దుండగులు పల్సర్ బైక్‌పై వచ్చి బైక్‌పై వెళుతున్న దంపతులను అడ్డగించి దాడి చేసి భార్య మెడలో బంగారపు గొలుసుని, పొలానికి వెళుతున్న మహిళ మెడలోని చైన్‌ని లాక్కొని చైన్ స్నాచింగ్‌కి పాల్పడిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం కందిమల్ల వారి బంజర గ్రామానికి చెందిన మోదుగ కుమారి పొలానికి వెళుతుండగా బైక్పై వచ్చి ఇద్దరు దుండగులు అడ్డగించి మెడలోని 24 గ్రాముల బంగారు గొలుసుని అపహరించారు. పెనుబల్లి గ్రామంలో నివాసం ఉంటున్న కల్లూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కిక్కిరెడ్డి ఈశ్వర్ రెడ్డి భార్య పద్మ తో మధిర మండలం సిరిపురం గ్రామం నుండి పెనుబల్లి గ్రామానికి వస్తుండగా కుప్పెన కుంట్ల గురుకుల కళాశాల సమీపంలో బైక్ పై వచ్చిన గుర్తు తెలియని ఇద్దరు దుండగులు దంపతుల బైక్ ని అడ్డగించి భార్య మెడలోని చైన్‌ని లాక్కున్నారు.

- దంపతులపై చైన్ స్నాచర్స్ దాడి
- విఎం బంజర్‌లో మహిళ మెడలోని చైన్ అపహరణ


2లో


# మండల ప్రజలకు పోలీసుల హెచ్చరిక



**కల్లూరు సూర్య న్యూస్(సెప్టెంబర్20):** మండలంలో చైన్ స్నాచింగ్ దొంగలు, బ్లూ కలర్ షర్ట్, బ్లూ కలర్ పల్సర్ బైక్ పై, హెల్మెట్ ధరించి సంచరిస్తూ మహిళల నుండి బంగారు గొలుసులను అపహరించే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని కల్లూరు మండల ప్రజలకు ఎస్ఐ షాకీర్ సూచించారు. పరిసర మండలాలైన పెనుబల్లి, వేంసూరు, ఆంధ్ర లోని, తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఏ కొండూరు, ఆయా ప్రాంతాలలో తిరుగుతున్నట్లు అటు నుంచి కల్లూరు వైపు కూడా వచ్చినట్లు సమాచారం వచ్చిందని కల్లూరుమండల ప్రజలు, మండలంలోని పలు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై షాకీర్ ప్రజలను కోరారు. ముఖ్యంగా రహదారిపై ఒంటరిగా ఉన్న మహిళల ను టార్గెట్ చేసి దొంగతనం కు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.

# గృహలక్ష్మి పథకానికి గ్రహణం వీడనుందా...

- సొంతింటి కల సాకారమయ్యేనా...
- పట్టాలిచ్చారూ.... తప్పకున్నారూ......
- రెండేళ్ళుగా ఎదురుచూస్తున్న రైల్వే భూ నిర్వాసితులు





**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) -** పైసా... పైసా కూడబెట్టుకొని ఎదిగే బిడ్డల కోసం ముందుగానే ఆలోచించి ఎంతో కష్టతరమైనప్పటికి ఇటుక ఇటుక పేర్చి ఇండ్లు కట్టుకున్న నిరుపేదలకు రెండేళ్ళ క్రితం జరిగిన సంఘటన ఇప్పటికి వారి గుండెల్లో కదలాడుతూనే ఉంది. కళ్ళముందే అధికారులు కఠినాత్మకంగా ఇండ్లను కూల్చివేస్తూ నిరుపేదలకు నిరాశ్రయులుగా చేసి వీధిన పాడేసిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలోని మేదరబస్తి ప్రాంతంలో 5 దశాబ్దాల కాలం నుండి నివాసాలు ఏర్పరచుకొని బ్రతుకుతున్న రైల్వే భూ నిర్వాసితుల బాధలివి... రెండేళ్ళ క్రితం మేదరబస్తి ప్రాంతంలో సుమారు 61 ఇండ్లను ప్రొక్లైన్ ద్వారా కూల్చివేసి భారీ పోలీసుదాళాన్ని పహారాగా ఉంచి ఎవరికి తావివ్వకుండా కాళ్ళ యేళ్ళ పడుతున్నప్పటికి కనికరం లేకుండా కొత్తగూడెం రెవెన్యూశాఖ, రైల్వేశాఖ అధికారులతో పాటు ఆనాటి కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆధ్వర్యంలో ఇండ్లను నేలమట్టం చేశారు.


2లో




# ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

## ముస్లీంల భారీర్యాలీ

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) -** భిన్నత్వంలో ఏకత్వం మన దేశం ప్రత్యేకతఅని ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్‌ఖురేషి అన్నారు. శుక్రవారం మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఎడబ్ల్యూఎస్ అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ, రైల్వే మసీదు వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం డిపో మసీద్ నుండి రైల్వే స్టేషన్ వరకు, అక్కడి నుండి రైల్వే మస్జిద్ వరకు, పెద్ద ఎత్తున ముస్లింలు ప్రవక్త జన్మదినం సందర్భంగా నమాజు అనంతరం భారీర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్‌ఖురేషి, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.


2లో

# నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కారించాలి

**అధికారులకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే కోరం**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య హైదరాబాదులోని ఆయా శాఖల అధికారులకు వినతిపత్రం అందజేశారు. దీనిలో భాగంగా గార్ల ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ల నియామకం, అదేవిధంగా సత్యనారాయణపురం లో సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం హైదరాబాద్ లోని ఆయా శాఖల అధికారులను కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య వినతిపత్రం సమర్పించగా స్పందించిన అధికారులు త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అదనపు సిబ్బంది ఏర్పాటు కోసం తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టియానో జెడ్ చెంగు ను, అదేవిధంగా వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ అధికారిని , తెలంగాణ ఇంధన కార్యదర్శిని ఎమ్మెల్యే కోరం కలిసి సమస్యలను ఆయన వారి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే వెంట గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దామరచర్ల గ్రామంలో వైద్య శిభిరం

**పాల్గొన్న ఎంపీడీవో బి అశోక్ డాక్టర్ ప్రియాంక**





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్ర డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్య సిబ్బంది అలాగే పంచాయతీ సిబ్బంది కలిసి గ్రామంలో తిరిగి ఇంట్లో నిల్వ ఉన్న నీటిలో దోమ లార్వాల పెరిగి ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, వచ్చే అవకాశం ఉందని ప్రతి ఇంట్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఇంట్లోని పాత్రల్లో, వాడని తొట్లలో, పగిలిన గిన్నెల్లో, తాగి పడేసిన కొబ్బరి చిప్పల్లో, నీరు నిల్వ లేకుండా తొలగించుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల శుభ్రత తోనే కుటుంబ ఆరోగ్యానికి మూలమని డాక్టర్ ప్రియాంక తెలిపారు. అలాగే జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తపరీక్షల కొరకు ప్రైవేటు ల్యాబ్ లకు వెళ్ళవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, హెచ్ఈఓ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ రాందాసు, పంచాయితీ కార్యదర్శి బ్రీడింగ్ చెక్కర్ నాగరాజు, ఆశా కార్యకర్తలు పద్మ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల వేతనాలు ఇవ్వాలి

**ఎస్ వో టు జి ఎం కు సీఐటీయూ వినతి పత్రం అందజేత**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల వేతనాలు ఇవ్వాలని ఎస్ఓటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లకు శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అబ్దుల్ నబీ మాట్లాడుతూ ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల వేతనాలు, ఇతర సమస్యలు పరిష్కరించే వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నబి వెంట తాళ్లూరి కృష్ణ ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

**ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య**

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిరక్షించాలని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య పేర్కొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు సైన్స్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో గురువారం నాడు జరిగిన అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవంలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. నేటి ప్రపంచమంతా శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని కొనసాగిస్తున్న పరంపరలో పరిశ్రమలు వెదజల్లే విషపూరిత వాయువులు, ఆధునిక పోకడలను సంతరించుకున్న మానవులు పర్యావరణ విషయంలో అశ్రద్ధ మూలంగా మానవ మనుగడ అంతరించి పోయే ప్రమాదం ఉన్నదని చిన్నప్పయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మాంట్రియల్ ప్రోటోకాల్ లో పేర్కొన్న అంశాలలో భాగంగా ప్రతి ఒక్కరు కూడా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ రాకేశ్ శ్రీరామ మాట్లాడుతూ, వాతావరణం లోని ఓజోన్ పొర క్షీణించడానికి , అగ్నిపర్వతాలు, భూకంపాలు రావడానికి ప్రధాన కారణం మానవుని దినచర్యలో నిత్యం ఉపయోగించే వివిధ రకాల వస్తువుల నుండి వెలువడే రసాయనాలే కారణమని వీటిని తగు మోతాదులో ఉపయోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి .కృష్ణవేణి జి .శేఖర్, టీ ప్రభాకర్ రావు, డాక్టర్ బి. శ్రీదేవి, డాక్టర్ బి. నాగేశ్వరావు, డాక్టర్ ఎం. వెంకటేశ్వర్ రావు, డాక్టర్ రాకేశ్ శ్రీరామ, పి.వెంకటేశ్వర్లు,జి .శేఖర్,టి రాజు, బి సరిత, టి. సురేంద్ర కుమార్ , ఎస్ ఈశ్వర్, యం రాజు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తచట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి



**డి.ఎస్.పి చంద్రబాను, సీఐ సత్యనారాయణ**



**ఇల్లందు సూర్య(మేజర్ న్యూస్)–** మారుతున్న కాలాల కనుగుణంగా రచించిన కొత్త చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఇల్లందు డిఎస్పి చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఈ ఏడాది జులై 1 నుంచి కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని, ఇప్పటి వరకు అమలులో ఉన్న పాత చట్టాలు ఐపిసి, సిఆర్ పిసి చట్టాలు రద్దయ్యాయని చెప్పారు. వీటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా చట్టాలు అమలు లోకి వచ్చాయని చెప్పారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చట్టాలపై విద్యార్థిని విద్యార్థులకు డి.ఎస్.పి అవగాహన కల్పించారు. సైబర్ నేరాల వలన జరుగుతున్న నష్టాలు, ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్ చాలా కీలకమైందని అవసరమైనప్పుడు సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

# జోనల్ గేమ్స్ కు సంబంధించి వచ్చిన ఆరోపణలో వాస్తవం లేదు : రాంబాబు,పి కృష్ణయ్య





**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ పాఠశాల విద్యా స్థాయి జోనల్ గేమ్స్ కు సంబంధించి వచ్చిన ఆరోపణలు పూర్తిగా వాస్తవ విరుద్ధమని విషయం తెలుసుకోకుండా తప్పుడు సమాచారం పత్రికలో రావడం బాధాకరమని జోనల్ క్రీడా కన్వీనర్ రాంబాబు, ఇల్లందు విద్యాశాఖ మండల అధికారి పి కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల మండల జోనల్ క్రీడా స్థాయి నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ విద్యాశాఖ ఉత్తర్వులు అనుసరించి ఈ క్రీడా పోటీలను నిర్వహించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇల్లందు,గుండాల, ఆళ్లపల్లి పాఠశాలల ప్రైవేటు, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ తో మండల విద్యాశాఖ అధికారి అధ్యక్షతన సీనియర్ జూనియర్ విభాగాలలో క్రీడ పోటీలు నిర్వహించుటకు సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశంలో 19న బాలికలకు 20వ తేదీన బాలురకు మండల స్థాయి కబడ్డీ, ఖోఖో,వాలీబాల్, అథ్లెటిక్ పోటీలలో ఏ మండలానికి ఆ మండలం వారు క్రీడలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ఈనెల 23న ఇల్లందు జె కె సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించాలని సమావేశం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. ఈ నిర్వహణకు నిధులకు సంబంధించి ప్రభుత్వం నుండి నిధులు ఉండవు కనుక మండల స్థాయి జోనల్ స్థాయి క్రీడల నిర్వహణకు సంబంధించి ప్రతి పాఠశాల నుండి రూ 1వేయి వసూలు చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఇందుకోసం సింగరేణి యాజమాన్యం క్రీడలు నిర్వహించుకునేందుకు సింగరేణి జెకె హై స్కూల్ గ్రౌండు కేటాయించారని, కొంతమేరకు క్రీడ సామాగ్రిని ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ శాఖ వారు చేతులు కడుక్కునేందుకు మంచినీళ్లు పంపిణీ చేశారని, సానిటేషన్ బాధ్యతను కూడా స్వీకరించారని తెలిపారు. ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లు నిధులు సమకూర్చారని ఇచ్చిన ప్రతి రూపాయికి రసీదు ఇవ్వడం జరిగిందని, విద్యార్థి దగ్గర వసూలు చేసిన ఐదు రూపాయలు కామన్ ఎగ్జామ్స్ జిల్లా బోర్డు కు చెందుతాయని, అవి క్రీడలకు సంబంధం లేదని అన్నారు. లక్షలు వసూలు చేశారని పేర్కొనడంలో నిజం లేదని అన్నారు. మొత్తం సుమారు రూ 50 వేలకు మించి నిధులు సమకూరలేదని వారు తెలిపారు. ప్రతి పైసా లెక్క ఉందని తెలుసుకోవలసిన వారు క్రీడల కన్వీనర్ రాంబాబు ను లేదా మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్యను సంప్రదించవచ్చునని వారు అన్నారు. బాల బాలికలు క్రీడా ప్రాంగణంలో కేటాయించిన స్థలంలోని భోజనాలు చేశారని, దాతలు ఇచ్చిన నిధుల నుండి రెండు టెంట్లు వేయడం జరిగిందని, ప్లేట్లు గ్లాసులు, మినరల్ వాటర్, భోజనం, విజేతలకు మెడల్స్ షీల్డ్స్,సర్టిఫికెట్స్, సమకూర్చడం జరిగిందని పేర్కొన్నారు.

# విద్వేశాలులేని సమాజ నిర్మాణంకోసం సమిష్టిగా కృషిచేద్దాం

**సమాజ హితంకోసం మహమ్మద్ ప్రవక్త బోధనలు దోహదపడతాయి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెంలో భారీ మిలాద్-ఉన్-నభి జులూస్ నిర్వహించిన ముస్లిం సోదరులు**



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** శాంతి, సౌభ్రాతృత్వంతో కూడిన మార్గంలో పయనించి శాంతిని నెలకొల్పేందుకు మహమ్మద్ ప్రభక్త బోధనలు ఎంతగానో దోహదపడతాయని, తద్వారా విద్వేశాలు లేని నిర్మించుకోవచ్చని, అందుకు ప్రతిఒక్కరు కృషిచేయాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజైన మిలాద్-ఉన్-నభి పండుగను పురస్కరించుకొని శుక్రవారం డిపో మజీద్ నుంచి రైల్వే స్టేషన్, బస్టాండు మీదుగా రైల్వేస్టేషన్ వరకు, రామవరం మదీనా మజీద్ నుంచి రామవరం సెంటర్ వరకు వేర్వేరుగా జూలూస్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వివిధ పార్టీల నాయకులు ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ శ్రమ జీవికి తన చెమటచుక్క ఆరకముందే తన కష్టార్జితాన్ని అందించాలని మహ్మద్ ప్రవక్త సూచనను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. మత విద్వేశాలు దేశ పురోగతికి, సమాజ గమనానికి విఘాతం కలిగిస్తాయని, ప్రజాస్వామ్య భారతదేశంలో కులమతాలకతీతంగా కలిసి మెలిసి ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. మహ్మద్ ప్రవక్త చూపించిన ఫిత్రా, జకార్డ్ వంటి నియమాలు పేదవాడి ఆకలిని శ్రమను గుర్తించేందుకు ఏర్పాటు చేసినవేనని, తన సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలి తీర్చేందుకు కేటాయించడం మహెూన్నతమైందన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు, షాదీఖానా, ఉర్దూఘం ఆరాధ్యక్షులు నయీామ్ ఖురేషి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, మహముద్దీన్ ఖాన్, అమీర్, ముస్లిం మైనార్టీ సంఘాల నాయకులు, మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాలకు కమిటీ ఏర్పాటు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ పి శంకర్ అధ్యక్షతన కళాశాలకు 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు డిసెంబర్ నెలలో ఘనంగా నిర్వహించడానికి కళాశాల పూర్వ విద్యార్థులు, కళాశాల సిబ్బంది కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గతంలో ఈ కళాశాలలో విద్యను అభ్యసించి వివిధ హెూదాలలో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఈ కార్యక్రమానికి భాగస్వాములు అయి దిగ్విజయం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి శంకర్, కళాశాల సిబ్బంది, పుర ప్రముఖులు దొడ్డ రవికుమార్ , కడలి శ్రీరామ్మూర్తి, కే . దాసు, కే . ఆంజనేయులు, కనగాల అనంత రాములు, మహిపతి రమేష్, పాల్గొన్నారు.

# పథకాల అమలు కంపెనీలకు అప్పగించే టెండర్‌లు రద్దు చేయాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్**



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** సంక్షేమ పథకాలు అమలు ను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్లు రద్దు చేయాలని, బిల్డింగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బిల్డింగ్ కార్మికులు అడ్డా వద్ద జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు అమలు అవుతున్న ప్రమాద, సహజ మరణం, ప్రసూతి, పెళ్లి కానుక ఈ నాలుగు రకాల సంక్షేమ పథకాలు అమలు ను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించేందుకు కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వం పిలిచిన టెండర్లు ప్రక్రియను రద్దు చేయాలని అన్నారు. పక్క రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పెన్షన్ కార్మిక పిల్లలకు స్కాలర్‌షిప్‌లు సొంతగృహ వసతి వంటి పథకాలు అమలు చేస్తున్నాయని, కానీ మన రాష్ట్ర ప్రభుత్వం నూతన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం గాని ఉన్న సంక్షేమ పథకాలకు ఇస్తున్న నిధులు పెంచడం లేదని, బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులందరినీ రెన్యువల్ చేయటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు తెచ్చిందని 1996 నిర్మాణ రంగ కార్మికుల చట్టానికి సవరణ చేసి బలహీన పరుస్తుందని అన్నారు. ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమంపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్నబాబు, కృష్ణ, శ్రీను, చెన్నారావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి సందర్శించారు. పాఠశాలలో 78, 79, 80, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్ల కోసం పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని, అవసరమైన ఏర్పాట్ల చేయాలని పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాదర్ మియాకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంగోతు వెంకటేశ్వరావు, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

# శిక్షణా తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం





**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)-** పలు అంశాలపై జరుగు వ్యక్తి వివాస శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. స్థానిక మహాత్మ జ్యోతిరావుపూలే బిసి వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కళాశాలలో ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో శుక్రవారం వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ డైరెక్టర్ దాసరి రంజిత్ వారి బృందం దిండి సుధాకర్, ఉప్పపు రాములు విద్యార్థులకు మోటివేషన్ క్లాస్‌లు నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమంలో ఉన్నత చదువులపై అవగాహన వాటి ప్రాముఖ్యత, ఉపాధి అవకాశాలు మానవతా విలువలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల యొక్క గొప్పతనం, ఉత్తమ ఫలితాలు సాధించడానికి మెమోరీ టెక్నిక్, క్రమ శిక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈక్రమంలో జారె మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా ఇటువంటి కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే జారెను పాఠశాలలో ఘనంగా సత్కరించారు. అదే విధంగా కార్యక్రమానికి విచ్చేసిన జారెను పాఠశాల విద్యార్థులు ఘనంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సబ్బంది, కాంగ్రెస్ నాయకులు సుంకవల్లి వీరభద్రం, సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, రాంబాబు, ప్రతాప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి ట్రస్ట్ ద్వారా పేద ఆర్యవైస్యులకు చేయూత.. దరఖాస్తులు స్వీకారరణ..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్య వివాహము సహాయం ట్రస్ట్ ద్వారా మండలంలో ఉన్న పేద ఆర్యవైశ్యులకు చేయూత నిచ్చే దిశలో నిరుపేద ఆర్యవైశ్య యువతులు విద్య వివాహాల సహాయం కొరకు ఈనెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని ట్రస్ట్ పాల్వంచ డివిజన్ అధ్యక్షుడు సిహెచ్ దేవి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రకటనలు తెలియజేస్తూ ట్రస్ట్ ద్వారా 290 మంది విద్యార్థుల చదువులకు సహాయ సహకారాలు అందించామని ఈ క్రమంలోనే 15 మంది యువతులకు వివాహాల నిమిత్తం సుమారు రూ 15 లక్షలు ట్రస్ట్ ద్వారా అందించామని తెలిపారు. ఈ అవకాశాన్ని పేద ఆర్యవైశ్య యువతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఏజెన్సీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా బట్టు క్రాంతి



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** ఏజెన్సీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పాల్వంచ కరకవాక గ్రామ నివాసి అయిన భటు క్రాంతి కుమార్ ను రాష్ట్ర కార్యదర్శిగా ప్రకటిస్తూ ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లాల్ సింగ్ నాయక్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం లాల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయిలో జర్నలిస్టుగా అనేక సేవలు అందించిన క్రాంతి కుమార్ ఏజెన్సీ ప్రజల సమస్యల గురించి ఏజెన్సీని పరిరక్షించేందుకు ముందుకు రావడం అభినందించాల్సిన విషయమన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఏజెన్సీ జిల్లాలో అధికంగా అమాయక గిరిజనులు దశాబ్ది కాలాలుగా స్థిర నివాసం ఉంటున్నారని ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఏజెన్సీలో ఉన్నటువంటి హక్కులు కాలరాస్తున్న విషయంపై రాష్ట్రంలో ఏజెన్సీ చట్టాన్ని పకడ్బందీగా అమలు అయ్యేలా దశలవారీగా కార్యక్రమాలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చినటువంటి వ్యవస్థాపక అధ్యక్షుడు లాల్ సింగ్ నాయక్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోత్ అశోక్ బాబు ,బట్టు అరుణ్ కుమార్ తన నియమకానికి సహకరించినటువంటి కమిటీ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. హాతినంతరం రాష్ట్రంలో ఏజెన్సీ సమస్యలపై పూర్తిస్థాయిలో కమిటీలు నిర్మాణం చేసుకొని మేధావులను కలుపుకొని ఏజెన్సీ హక్కులపై ఏజెన్సీ ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ ఏజెన్సీ చట్టాలను పరిరక్షించేందుకు నిరంతరం హాతిభ్యులు గర్వపడేలా నిస్వార్థం కృషి చేస్తానని తెలిపారు.

# కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ ఈ ఓ నందిశెట్టి నాగేశ్వరరావు సేవలు అభినందనీయం

### – గ్రామపంచాయతీ సిబ్బందికి పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ల సదుపాయం



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 20 : కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ లో గల కార్మికులకు, పోస్ట్ ఆఫీస్ ద్వారా టాటా ఏఐజి కంపెనీ నుండి ఒక్కొక్కరికి 10 లక్షలు విలువ గల ఇన్సూరెన్స్ ను వారి పై చేయించడం జరిగిందని, కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ ఈఓ నందిశెట్టి నాగేశ్వరరావు మీడియాతో అన్నారు. అనంతరం ఈఓ మాట్లాడుతూ కార్మికులు తెల్లవారుజామున 5 గంటల వద్ద నుండి తిరిగి సాయంత్రం 6 గంటల వరకు విధులలో ఉంటారని, అట్టి కార్మికులకు రోడ్డు ప్రమాదాలు జరిగితే అట్టి వారికిరూ ,10 లక్షల రూపాయలు పోస్ట్ ఆఫీస్ ద్వారా టాటా ఏఐజి కంపెనీ నుండి రూ, పది లక్షల రూపాయలు వెనుక ఉన్న కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవో చంద్రశేఖర్, గ్రామ పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## వైరా గురుకులలో ఆటల పోటీలను ప్రారంభించిన:- సూతకాని జైపాల్



వైరా.సూర్యమేజర్ న్యూస్:: వైరా మండల కేంద్రంలో ని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో వైరా మండలస్థాయి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల స్కూల్స్ గేమ్స్ ను మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జయపాల్ మున్సిపల్ కమిషనర్ వేణు ఎంఈఓ వెంకటేశ్వర్లు క్రీడల పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు అనంతరం జరిగిన సభలో జైపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలని కోరారు క్రీడల వలన మానసిక ఉల్లాసం దృఢత్వం కలిగి ఉంటారని అన్నారు మండల స్థాయిలో జరిగే క్రీడల్లో మంచి ర్యాంకులు సాధించి జిల్లా రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణు వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సమత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగారం వద్ద బెంబేలెత్తి ఇచ్చిన రోడ్డు ప్రమాదం

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

అశ్వరావుపేట వైపు నుంచి ప్రయాణిస్తున్న కారు గంగారాం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర డివైడర్ ఢీ కొట్టగా కార్ ఇంజన్ గాలిలో పడిపోయి ఆమడ దూరం పడిపోయింది గతంలో ఇదే స్థలంలో ప్రమాదం జరిగింది లారీలు ఢీకొని ముగ్గురు మోటార్ సైకిల్ ప్రమాదం జరిగింది కారు మరియు అందులో ప్రయాణిస్తున్న వారి గురించి దర్యాప్తు చేస్తున్నారు.



# ముంపు బాధిత విద్యార్థులకు యస్.బి.ఐ.టి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ









ఖమ్మం, (సూర్య బ్యూరో): ఇటీవల ఖమ్మం నందు వచ్చిన వరదలలో సర్వం కోల్పోయిన విద్యార్థులకు తమ వంతు భాధ్యతగా పుస్తకాలను పంపిణీ చేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రకృతి వైపరిత్యాలు విద్యకు ఆటంకం కాకూడదనే సదుద్దేశంతో తమ కళాశాల విద్యార్థుల సహకారంతో స్థానిక జలగం నగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశామని కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు 'సామ్సన్' యస్.బి.ఐ.టి. చైర్మన్ గుండాల కృష్ణ గారికి మరియు విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇబ్బందులలో ఉన్న తమ విద్యార్థులను ఆదుకోవడము ఎంతో అభినందనీయమని ఆయన తెలిపారు.తమ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గత వారం అన్నదానం నిత్యవసర సరుకుల వితరణ మరియు పలు పాఠశాలలో పుస్తకాల పంపిణీ చేపట్టామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు.తమ విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గుండాల ప్రవీణ్, అధ్యాపకులు లక్ష్మీపతి తమకు సహకరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, జి, ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

### –ముఖ్య అతిథులుగా పాల్గొన్న టౌన్ ఎస్ఐ సంధ్య, తాసిల్దార్ రాంబాబు







మధిర, సూర్య మేజర్ న్యూస్: స్థానిక టీవీఎం పాటు జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ పోటీలకు మండలంలోని 18 ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ముగింపు ఉత్సవాలకు స్థానిక తహసిల్దార్ రాళ్లబండి రాంబాబు , టౌన్ ఎస్ఐ సంధ్య లు పాల్గొన్నారు.

కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ సీనియర్స్, జూనియర్స్ బాల బాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిం చారు. మండల స్థాయిలో విజేతలకు అధికారులు అభినం దించారు .విద్యార్థుల మనో వికాశానికి క్రీడలు దోహదం చేస్తాయని ఎంఈవోలు వై ప్రభాకర్ అన్నారు. గడచిన రోజులుగా చక్కని ఆటను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను అలరించిన విద్యార్థులకు, వారిని తీర్చి దిద్దిన ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేసారు. క్రీడలు సజావుగా నిర్వహించడంలో కృషి చేసిన ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్ని,శ్రీహరి, శ్రీనివాసరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**2వ రోజు క్రీడల విజేతలు...**

అండర్ 17 బాయ్స్ ఖో ఖో, విన్నర్స్ : టీజీఎం ఆర్ ఎస్, మధిర, రన్నర్స్ : జెహెచ్ఎస్ సిరిపురం. అండర్ 14 గర్ల్స్ వాలీబాల్ , విన్నర్స్: జడ్పీహెచ్ఎస్ మర్లపాడు, రన్నర్స్ : శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్, ఆత్కూర్ . అండర్ 17 గర్ల్స్ వాలీబాల్, విన్నర్స్ : జడ్పీహెచ్ఎస్ దెందుకూరు, రన్నర్స్ : జడ్పీహెచ్ఎస్ మర్లపాడు. అండర్ 17 గర్ల్స్ కబడ్డీ, విన్నర్స్ : జడ్పీహెచ్ఎస్ (హరిజనవాడ) మధిర,ర‌న్నర్స్ : జడ్పీహెచ్ఎస్ మడుపల్లి.

# నయబజార్ పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

సూర్య ప్రతినిధి ఖమ్మం సెప్టెంబర్ 20

శుక్రవారం స్థానిక నయాబజార్ పాఠశాలలో, తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో వరద బాధిత విద్యార్థులకు నోటు పుస్తకాలు వరదల్లో దెబ్బతిన్న కంప్యూటర్ల స్థానంలో కొత్త కంప్యూటర్ల పంపిణీ కార్యక్రమంలో, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ యుగంధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వరదల కారణంగా దెబ్బతిన్న నయాబజార్ పాఠశాలను జిల్లాకే తలమానికంగా తీర్చి దిద్దుతామని,పాఠశాల ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామని,సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని,కూలిన ప్రహరీ గోడను వెంటనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు అంతేకాకుండా వరద బాధిత విద్యార్థులకు అండగా వుంటానని,ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువే పరమావధి కావాలని,నీట్, ఐఐటి లాంటి పోటీ పరీక్షల్లో సత్తాచాటుకుని, సీట్లు సాధించి, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ వసతి గృహంలో వుంటున్న రెండు వందల యాభైమంది పెద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుధారాణి, కళాశాల





ప్రిన్సిపల్ కె.రామారావు,కార్పొరేటర్ రఫీదా ముస్తాప,నాళం సతీష్, తమ్మిశెట్టి పరుశురాం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎండుతున్న పంటలు సాగునీటిని వదలి పంటలను కాపాండండి

## -రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం
## -రైతు సంఘం ఆధ్వర్యంలో ఎన్.ఎస్.పి. కార్యాలయం ముట్టడి, ధర్నా

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండి పోతున్నాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. సాగునీటిని వదలి పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. సాగర్ కాలువకు మరమ్మత్తులు చేపట్టడంలో జరిగిన జాప్యం రైతుల పాలిట శాపంగా మారిందని ఆయన తెలిపారు. సాగునీటిని విడుదల చేయాలని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎన్.ఎస్.పి. క్యాంప్ లో నీటి పారుదల కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడించారు. పెద్ద సంఖ్యలో హాజరైన రైతులు సి.పి.ఐ కార్యాలయం గిరిప్రసాద్భవన్ నుండి నీటి పారుదల కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యాలయంలోకి చొచ్చుకొని పోయి అధికారులకు తమ సమస్యలను వివరించేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు రైతులను అడ్డుకున్నారు. ఓ దశలో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు హేమంతరావు మాట్లాడుతూ 20 రోజుల క్రితం నాగార్జున సాగర్ కాలువకు గండి పడిందని అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో వ్యవహరించి గండి పూడ్చలేదని. ఆరోపించారు. పెరిగిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో కూడా గండి పూడ్చడానికి 20 రోజుల సమయం తీసుకోవడం శోచనీయమని హేమంతరావు అన్నారు. మరమ్మత్తులు చేయడంలో ఆలస్యం కారణంగా ఖమ్మం జిల్లాలో పంటలు ఎండి పోతున్నాయని ఆయన తెలిపారు. నాగార్జున సాగర్ ఆయనకట్టు పరిధిలో జిల్లాలోని 16 మండలాలలో రెండున్నర లక్షల ఎకరాల భూమి సాగు అవుతుందన్నారు. ఇప్పటికే ఎకరాకు రూ.30 నుంచి 40 వేలు పెట్టుబడి పెట్టారని అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేల ఎకరాల పంటలు వడబడి పోయాయని మరికొన్ని చోట్ల ఎండి పోయాయన్నారు. ఎండి పోయిన పంటలకు కూడా పరిహారం ఇవ్వాలన్నారు. ఇప్పటికే జిల్లాలో భారీ వర్షాలకు వచ్చిన వరదల వలన 1.25 లక్షల ఎకరాలలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దానికి కూడా పరిహారం సరిగా



ఇవ్వలేదన్నారు. నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వడంతో పాటు సాగర్ ఎడమకాలువకు పాలేరు బ్యాలెన్సింగ్ రిజ్వాయర్ నుంచి 3 వేల క్యూస్కుల నీరు విడుదల చేయడంతో పాటు ఆయ కట్టు చివరి భూములకు నీరందించేందుకు చర్యలు చేపట్టాలని హేమంతరావు డిమాండ్ చేశారు. పాలేరు పాత కాలువకు కూడా నీటిని తక్కువగా వదలడంవలన ఆయ కట్టు చివరి భూములకు నీరందడం లేదని ఆయన తెలిపారు. సాగునీటి విషయంలో మరోసారి జాప్యం జరిగితే జిల్లాను స్తంభింపచేస్తామని, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హేమంతరావు హెచ్చరించారు.

**రేపటి నుంచి నీటి వదులుతాము : ఇ.ఇ.**

సాగర్ ఎడమ కాలువకు శనివారం నుంచి నీటిని వదులుతామని ఎన్.ఎస్.పి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబురావు. తెలిపారు. మరమ్మత్తు పనులు వివిధ కారణాల వలన జాప్యం జరిగిన మాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. కాలువ పరిస్థితిని బట్టి నీటిని వదలుతామని ఆయన తెలిపారు. ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వచ్చి పరిస్థితిని వివరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలాన, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం నాయకులు శింగునర్సింహారావు, మిడికంటి వెంకటరెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, జాగర్లముడి రంజిత్ కుమార్, పుచ్చకాయ సుధాకర్, యడ్లపల్లి శంకరయ్య, నూనె శశిధర్, యానాలి సాంబశివరెడ్డి, కూచిపుడి రవి, బాగం ప్రసాద్, తుల్లూరి ప్రసాద్, రాసాల మోహన్రావు, గడల శ్రీను, ఇటికాల రామకృష్ణ, ఎం.శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐఎంఎల్ నాయకుడు పొట్టయ్య అనారోగ్యంతో మృతి..

## -సిపిఐ మాస్ లైన్ నాయకులు ఘనంగా నివాళి..
## -సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీకి తీరని లోటు.. మాజీ గుమ్మడి నరసయ్య



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్20) మండల పరిధిలోని కొమ్ముగూడెం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సీనియర్ నాయకుడు కామ్రేడ్ కరపటి పొట్టయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం కొమ్ముగూడెం గ్రామంలో మృతి చెందారు.ఆయన పార్థివ దేహంపై సీనియర్ నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పార్టీ జెండా కప్పి పూల దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారితో పాటు ఉమ్మడి జిల్లా సిపిఐ ఎంఎల్ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎన్నో భూపోరాటాలలో పాల్గొన్నారు.అలాంటి నాయకులను కోల్పోవడం పార్టీకి ప్రజలకు ఆయన లేని లోటు తీర్చలేదని గుమ్మడి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు చంద్ర అరుణ్ డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ డివిజన్ నాయకులు గుగులోత్ తేజా నాయక్ రాకేష్ మండల నాయకులు ధరావత్ సక్రు బిక్కసాని భాస్కర్ వడ్డే వెంకటేశ్వర్లు తాటి పాపారావు భద్రాద్రి కొత్తగూడెం నాయకులు వెంకన్న పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన వైరా మాజీ ఎమ్మెల్యే రాములునాయక్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ )మండలంలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పర్యటించారు.మండలంలో బాధితులను ఆయన పరావర్శించారు. విశ్వనాథపల్లిలో ఇటివల అనారోగ్యంతో బాధపడుతూ కొలుకుంటున్న వైరా ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుకున్నారు. త్వరితగతిని కొలుకోని ప్రజాక్షేత్రంలోకి రావాలనిఆకాంక్షించారు. గేటుకారేపల్లిలో జర్నలిస్టు తేళ్ల శ్రీనివాసరావు, హొూందార్డు తేళ్ల వీరనాగేశ్వరరావు ల తండ్రి తేళ్ల వెంకటేశ్వర్లు కు బ్రెన్ స్ట్రోక్ రావటంతో మంచానికే పరిమితమైనాడు. ఆయనను పరామర్శించాడు. అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మధర్థెరిస్సా గోల్డ్మెడల్ అవార్డు గ్రహిత కళాకారుడు ఆదెర్ల శంకర్రావును సన్మానించారు. వెంకిట్యాతండాలో మాజీ సర్పంచులు గుగులోత్ కిషన్, గుగులోత్ భగవాన్ ల తండ్రి గుగులోత్ బిచ్చానాయక్ సంస్మరణ కార్యక్రమానికి హాజరై బిచ్చానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. మృతుని కుటుంబానికి సానుభూతిని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, జీవన్లాల్ యువసేన రాష్ట్రనాయకులు అజ్మీర వీరన్న, జూపల్లి రాము, శీలంశెట్టి నాగయ్య, మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లానాయక్, వాంకుడోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కరపటి పొట్టయ్య మృతి..ఘన నివాళులు.మండల సిఐఎంఎల్ ప్రజాపంథా

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్20)మండల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు గిరిజన ముద్దుబిడ్డ అమరుడు కామ్రేడ్ సంద్ర కృష్ణమూర్తి అనుచరుడు తాను నమ్మిన సిద్ధాంతం కొరకు భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం అనేక పోరాటాలలో భాగస్వామై నాయకత్వం వహించి నిర్బంధాలను ఎదుర్కొని నీతిగా నిజాయితీగా నిస్వార్ధంగా పేద ప్రజల కోసం పనిచేసిన త్యాగశీలి కామ్రేడ్ కరపటి పొట్టెన్న మరణం పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని వారికి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేసిన మండల కమిటీ. ఈ కార్యక్రమంలో వై ప్రకాష్ కోయిల శ్రీనివాస్ కే శ్రీనివాస్ రెడ్డి వై జానకి ఎం రామ్మూర్తి డి రామ్మూర్తి అలం గురవయ్య రాంజీ కోమల్



# ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ 74వ జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహి స్తున్న "సేవా పక్షోత్సవాలు" కార్యక్రమం లో భాగంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు మర్శకట్ల స్వర్ణకర్ అధ్యర్యంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవ భారత నిర్మాత. స్వామి వివేకానంద వారసులు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా జిల్లాలో తల సేమియా వ్యాధిగ్రస్తులకు బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. సంక్షేమ పథకాలను (సబ్కా సాత్,సబ్కా వికాస్. సబ్కా విశ్వాస్ ,సబ్కా ప్రయాస్ ) సిద్ధాంతంతో చిట్ట చివరన ఉన్నటువంటి పేదవాళ్లకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం నరేంద్ర మోడీ కృషి అన్నారు. రక్తదాన శిబిరానికి సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు బీజేపీ జిల్లా ఉపా ధ్యక్షులు గుగులోత్ నాగేశ్వరావు యువమోర్చ జిల్లా అధ్యక్షులు,అనంత్ ఉపేంద్రర్ గౌడ్ బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు జిల్లా అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు,కుంచం కృష్ణారావు పట్టణ యువమోర్చ అధ్యక్షులు కుక్కల రాము ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ మరియు యువమోర్చ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలి



### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -4 లక్షల 29 వేల పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనాతో 236 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
### -కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన
### -ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
### -సన్న రకాల ధాన్యాన్ని గుర్తించి వాటిని కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు
### -ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌళిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసంలో ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారీగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగా పని చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, తూకం యంత్రాలు, టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 6 లక్షల 77 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా ఉందని, ఇందులో 4 లక్షల 29 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని, వీటి కొనుగోలుకు 236 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అంచనా వేసామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కొనుగోలు చేసిన తర్వాత కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం కొనుగోలు సమయంలో నాణ్యతను నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సన్న రకాల ధాన్యం గుర్తింపు కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను పెద్ద కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు దానికి మాత్రమే వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 1 నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర మొదలు అంశాలను వివరిస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నివేదిక సమర్పించాలని, ధాన్యం



కొనుగోలు కేంద్రాల ఇంచార్జికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు.

ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డీవో ఆర్. సన్యాసయ్య, డి.సి.ఎస్.ఓ. కె. చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వి. వెంకట్ రమణ, లీగల్ మెట్రాలజీ డి.ఎల్.ఎం.ఓ. ఐ. విజయ్ కుమార్, డి.ఎం.ఓ. ఎం.ఏ. అలీం, డి.సి.ఎం.ఎస్. బిజినెస్ మేనేజర్ కె. సందీప్, డి.సి.ఓ. అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.డి. ఆసిఫ్ అన్వర్, ఎఫ్.సి.ఐ. మేనేజర్ కె. ఎన్. రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి. ఓ. మహమ్మద్ నూరుద్దీన్, డి.పి.ఎం. బి.దర్గయ్య, అధికారులు, పాల్గొన్నారు.

---

# పోటీ పడదామా.... పాఠశాల క్రీడల్లో

### - పాఠశాలల క్రీడోత్సవాలు ప్రారంభం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరుగుతున్న పాఠశాలాల క్రీడోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీడీవో. ఎస్సై ముఖ్య అతిథులుగా ముఖ్యఅతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల క్రీడా ప్రతిపను వెలికి తీసి వారిని ఆటల్లో అడుగులు వేయించే శిక్షణాలయాలు పాఠశాలలు స్కూల్ మైదానంలో నేర్చుకునే క్రీడ మెలుకువలు విద్యార్థులు ఉన్నతంగా రాణించడానికి సాయపడతాయి. ఎంపీడీవో షేక్ షీలా సాహెబ్ ఈ నేపథ్యంలో క్రీడా మాణిక్యాలను ప్రోత్సహించేందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల క్రీడోత్సవాలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. ఈ క్రీడ పోటీలలో మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో షేక్ శిలార్ సాహెబ్ స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల క్రీడా పోటీలు ప్రారభించుకోవడం అభినందనీయం అని తెలిపారు. పండుగ లాగా ఈ క్రీడోత్సవాలను జరుపడానికి కృషి చేసిన అన్ని పాఠశాలల ఉపాధ్యాయ బృందం, పిఈటి బృందానికి అభినందనలు తెలిపారు. క్రీడలు సజీవంగా ఉండటానికి వారి కృషి అభినందనీయం అని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడల్లో రాణించి రాష్ట్ర దేశ స్థాయిలో ఆడిన వాళ్ళు ఉన్నారని, వారిని మీరంత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. క్రీడలు అనేవి కేవలం ఫిట్ నెస్ కోసమే కాదు.. జీవితంలో మనకు ఎదురు దెబ్బలు తగిలినపుడు వాటిని తట్టుకొని నిబ్బరంగా మనో ధైర్యంగా ఉండటానికి ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజం.. అన్నింటిని సమానంగా తీసుకోవాలని, అప్పుడే స్పోర్టింగ్ స్పిరిట్ విద్యార్థుల్లో అలవడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను చదువుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రోత్సహించాలి అని అన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉమ్మడి మండల పరిధిలోని పాఠశాలల విద్యార్థులు, పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ బాలుర కబడ్డీ పోటీలో టి టి డబ్ల్యూ ఆర్ జె సి తిరుమల పాలెం విద్యార్థులు మొదటి స్థానం పిండిప్రోలు ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు మరియు సీనియర్ బాలికల కబడ్డీ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాకరవాయి బాలికలు మొదటి స్థానంలో పిండిప్రోలు ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. విజయ కుమారి,ఎంపీడీవో షేక్ శిలార్ సాహెబ్, ఎంఈఓ శ్రీనివాసరావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి,ఫిజికల్ డైరెక్టర్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి మూర్తి,









ఉపాధ్యాయులు ధన మూర్తి, హనుశోభన , కృష్ణ కళ, శ్రీనివాసరావు, గంగా ప్రసాద్, పాల్గొని, పోటీలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభ చూసి హర్షం వ్యక్తం చేశారు.

# ఖమ్మం మున్నేరు వరద బాధితుల సహాయార్థం సాంస్కృతిక సారథి కళాకారుల చేయూత




**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 20:**
ఇటీవలి మున్నేరు వరదల ముంపు బాధితుల సహాయార్థం సాంస్కృతిక సారథి, జానపద కళాకారులు తమ వంతుగా ఖమ్మం నగరంలో గత మూడు నాలుగు రోజులుగా విరాళాలు సేకరించగా, వచ్చిన 50 వేల రూపాయలను శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ కి అందజేశారు. వరద బాధిత నిరుద్యోగ కళాకారులు పిడియాల రాము, పెద్దపాక విజయ్, గుడిపల్లి పుల్లారావు, ఎల్తూరి మధు, చల్లా రంగ, మొగిలి వెంకటేశ్వర్లు, వరియోగుల స్వాతిలతో పాటు, బాధిత కళాకారులకు నిత్యావసర సరుకులు అందజేశారు. వరద బాధితుల సహాయార్థం అందించిన 50 వేల రూపాయల సహాయానికి జిల్లా కలెక్టర్, సాంస్కృతిక సారధి, జానపద కళాకారులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లె పాటల పాగి, మిమిక్రీ సుధాకర్, పరకాల అజయ్, కాల్వకట్ల జాన్, పీడియాల లక్ష్మణ్, ఆరెంపుల సతీష్, ఆదెర్ల శంకర్, అద్దంకి నరసింహారావు, మేడ ముత్తయ్య, బొమ్మెర ముత్యం, నకిరికంటి వెంకటేశ్వర్లు, దప్పుశివ, గుంటి గురవయ్య, పోలూరి రాము, నారాటి చంద్రమోహన్, గాదరి వెంకట్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు పూర్తి చేసి నీళ్ళందించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-యుద్ధ ప్రాతిపదికన రాత్రి వరకు పనులు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు వదలాలి**
**-పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
యుద్ధ ప్రాతిపదికన పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. కెనాల్ బెడ్ 6 మీటర్ ల మేరకు పనులు చేయాల్సి ఉండగా, మూడు మీటర్ లకు పైగా పనులు పూర్తి అయినట్లు ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్ కలెక్టర్ కు తెలిపారు. కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి వెంటనే రైతులకు సాగునీరు వదలాలని కలెక్టర్ ఆదేశించారు.పనుల పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్వెంట ఇరిగేషన్ ఇఇ అనన్య, అధికారులు, తదితరులు ఉన్నారు.

# రోప్ వే ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఖమ్మం ఖిల్లాపై సందర్శకులు, పర్యాటకులు సౌకర్యవంతంగా వెళ్లే విధంగా రోప్ వే ఏర్పాటుకు గాను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యాటక శాఖ, రెవెన్యూ, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం స్థల పరిశీలన చేశారు.ఖమ్మం ఖిల్లా ప్రాంతం పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడంలో భాగంగా జాఫర్ బావి పునరుద్ధరణతో పాటు, పర్యాటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు గాను జాఫర్ ఉద్ దౌల మెట్ల బావి వద్ద, ఖిల్లా మెట్ల వద్ద ఉన్న స్థలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా రోప్ వే ఏర్పాటుకు, పార్కింగ్ ఏర్పాటుకు ఎంత మేరకు స్థలం అవసరం ఉంటుంది, ఏర్పాట్ల నిమిత్తం ఎక్విప్మెంట్ తరలించేందుకు రవాణాపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ స్థల పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, వైజాగ్ రోప్ వే కన్సల్టెంట్ కన్వీనర్ వెంకట్, కన్సల్టెంట్ రామకృష్ణ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఓవర్సీస్ విద్యానిధి ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
2024-25 విద్యా సం వత్సరానికి గాను మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యా నిధి పథకం క్రింద ఉపకార వేతనాలకు అక్టో బర్ 15 వరకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఈబీసీ కులాలకు చెందిన అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ పాస్ వెబ్ సైట్ https:// telangana epass.cgg.gov.in%లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పసుమర్తిని పరామర్శించిన ఎమ్మెల్యే



**కల్లూరు సూర్య న్యూస్(సెప్టెంబర్20):**
గత కొద్దిరోజుల క్రితం జ్వరం తో హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకుని ఇంటికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు ని శుక్రవారం వారి నివాసంలో కలుసుని పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .ఈ కార్యక్రమం లో కల్లూరు ఏ ఎమ్ సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి,సేవాదల్ నాయకులు పాపబత్తిన నగేష్,యూత్ నాయకులు ఆళ్ళకుంట నర్సింహారావు కార్యకర్తలు తరితరులు పాల్గొన్నారు..

# బానోత్ రమేష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన పసుమర్తి



**కల్లూరు సూర్య న్యూస్( సెప్టెంబర్ 20)**
మేజర్ గ్రామపంచా యతీ పరిధిలో గోపా లదేవ బోయినపల్లికి చెందిన బానోత్ రమే ష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన పుసుమర్తి చందర్రావు. డెంగ్యూ జ్వరంతో యశోద హాస్పిటల్ చికిత్స పొందుతూ మృతి చెందిన రమేష్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో బానోత్ చిన్నకృష్ణ, బానోత్ బద్రు, అజ్మీర జములయ్య, అజ్మీర్ నంద, బానోత్ మహీంద్రా, అజ్మీర శ్రీనివాస్,పొన్నూరు వెంకటే శ్వరావు, తోట సుబ్బారావు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కోట్లాది మంది విద్యార్థులకు చలనాన్ని, కదనాన్ని అందించిన పిడిఎస్ యూ 50 పోస్టర్స్ 50వసంతాల స్వర్ణోత్సవల సభల పోస్టర్స్ గోడ పత్రికలు ఆవిష్కరణ

**-దొబ్బల,శిరీష మాజీ పిడిఎస్ యూ జిల్లా నాయకులు.**



**సూర్య మేజర్ న్యూస్**
విద్యార్థుల పోరు పతాక, సమాజ చైతన్య దీపిక, సమరశీల పోరాటవేదిక, అవినీతిపై, ఆశ్రిత పక్షపాతంపై ఆగ్రహించిన జ్వాల- సమస్యలతో రణం చేసి తెలుగునాట త్యాగమయపు, విప్లవబాటను విద్యార్థులకు చూపిన దిక్సూచే పీడీఎస్ యూ నాలుగక్షరాల పేరు కానీ, కోట్లాది మంది విద్యార్థులకు చలనాన్ని, కదనాన్ని అందించిన సంస్థ పిడిఎసు యూ 50వసంతాల స్వర్ణోత్సవల సభల పోస్టర్స్ గోడ పత్రికలను వైరా నియోజకవర్గం లో మాజీ పిడిఎస్ యూ పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొబ్బల శిరీష ,పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దొబ్బల శిరీష, పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు పాల్గొని మాట్లాడుతూ..శాస్త్రీయ విద్యే సాధనగా, విద్యార్థి హక్కులకై, విద్యారంగ సమస్యలపై 30 ఎళ్ళగా సమరశిల పోరాటాలు నిర్వహించింది. ధనికులకైనా, పేదలకైనా ఒకే విద్యా విధానం ఉండేందుకు కామన్ స్కూల్ విధానం అమలుకై ఉద్యమిస్తున్నది. విద్యార్థుల స్కాలర్షిన్స్, మెస్ ఛార్జీలు ధరలకనుగుణంగా పెంచాలని ఉద్యమించిందాన్నారు.విదేశీ యూనివర్సిటీల బిల్లును వ్యతిరేకిస్తూ స్వదేశీ యూనివర్సిటీల ఐలోపేతంబై గళమెత్తింది. ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని పోరాడుతుంది. (ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడిని నియంత్రించేందుకు "ఫీజుల నియంత్రణ చట్టం" చేయాలని పోరాటం చేస్తున్నది. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ, విద్యారంగానికి 30% నిధులు కేటాయింపుకై నిత్యం పోరాటం చేస్తున్నది. విద్యా సంస్థలలో ఖాళీలు భర్తీ చేసి, నాణ్యమైన విద్యను అందించాలని, పోరాడుతున్నదిని ఇలాంటి పరిస్థితిలో 50 ఏండ్ల మహాప్రస్థానాన్ని సంస్థలో సమీక్షించుకోవాలని సెప్టెంబర్ 30న ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రం గా జరిగే సభకు విద్యార్థులు, ప్రగతిశీల వదులు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పిడిఎస్ యూ జిల్లా నాయకులు వినయ్, శ్రీను, హితేష్, వంశీ, యశ్వంత్, వెంకటేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు..

## ఎండిన వరిపొలాల్లో రైతుల నిరసన

**-సాగరజలాలు వెంటనే విడుదల చేయాలి**

**-తహశీల్దారు వినతి బారాన నేతల వినతిపత్రం**



**చింతకాని సూర్య మెజర్ న్యూస్:-** గత 22 రోజులుగా సాగర్ జలాలు రాకపోవడంతో చింతకాని మండలవ్యాప్తంగా వరిపొలాలు ఎండుపోతున్న నేపథ్యంలో నాగిలి గొండ వరిపొలాల్లో రైతులు, బారాన నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బారాస మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య మాట్లాడుతూ మరో నాలుగు రోజులు సాగర్ జలాలు రాకపోతే వరి పొలాలు పొట్టకొచ్చి ఉండటంతో పూర్తిగా ఎండిపోయి రైతులకు భారీ నష్ట వాటిల్లే అవకాశం ఉందన్నారు. సాగర్ జలాలు విడుదల చేయకపోతే రైతుల పక్షాన బారాస పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందన్నారు. అనంతరం చింతకాని తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని కార్యలయం ఎదుట ఆందోళన నిర్వహించా వెంటనే సాగర్ జలాలు విడుదల చేయాలని తహశాల్దార్ అనంతరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమతంరావు, రైతు సమన్వయసమితి జిల్లా మాజీ సభ్యులు మంకెన రమేష్,నాయకులు వేముల నర్సయ్య, యువజన నాయకులు పిన్నెల్లి శ్రీను, గడ్డం శ్రీను, పర్చగాని ఏడుకొండలు ,రైతులు ఆదిరెడ్డి, సీతారెడ్డి, వల్లపు అంకాలు, బత్తుల వెంకటేశ్వర్లు, రాయల బాబు,ఓర్సు వెంకటేశ్వర్లు, రాయల పూర్ణారావు,సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పంచాయతీ కార్యదర్శి పని చేసే చోటనే ఉండాలి

**-ఉదయం 9 లోపు యాప్ లో ఫోటోలు అప్లోడ్ చేయాలి**

**-387 మందిలో 10 మంది మినహా అందరూ జాయిన్ అయ్యారు**

**-పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు...**

**-జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
జిల్లాలో ప్రతీ పంచాయతీ కార్యదర్శి వారు పని చేసే చోటనే ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆదేశించారు. మండల కేంద్రంలో శుక్రవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.పంచాయతీ సిబ్బంది తో పాటు చెత్త ను ఎత్తి ట్రాక్టర్ లో పోశారు. రహదారుల ను ఊడ్చారు. స్థానికులకు పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. అనంతరం గురుకుల బాలికల పాఠశాలో జరిగిన శ్రమదానంలో పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి చెత్త చెదారం తొలిగించారు. అనంతరం విద్యార్థులతో పరిశుభత పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పంచాయతీలలో పారిశుద్ధంపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.



ఉదయం 9 గంటల లోపు వారి విధుల్లో ఉన్నట్లు హాజరు యాప్లో ఫోటో లు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇటీవల జరిగిన పంచాయతీ కార్యదర్శులు 387 మంది బదిలీలలో వివిధ కారణాలతో పదిమంది మినహా అందరూ విధుల్లో చేరినట్లు తెలిపారు.డ్రైడే ఫ్రైడే కార్యక్రమం కచ్చితంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిఎల్పిఓ రాంబాబు, ఎంపీడీవో. ఎం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ,మండల మోడల్ అధికారి చలపతిరావు,ఈజీఎస్ ఈపిఓ ఆర్ సునీత,ఐకెపి ఎపి ఎం అశోక రాణి,వైద్య అధికారులు,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధినీ చూసి బిజెపిలో చేరుతున్నారు

**-సెప్టెంబర్ 25న కోట్లాది ప్రజలు బిజెపిలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు**

**-విలేకరుల సమావేశంలో పొంగులేటి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి అనేకమంది బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ,ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవ పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.ఖమ్మం జిల్లా, చుట్టుపక్కల గ్రామాలు వరదలతో తీవ్రంగా నష్టపోయారని,మా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉడత భక్తితో కొంతమేర సాయం చేశారనీ తెలిపారు.బీజేపీ పార్టీలో చేరండి వికసిత భారత్ చేయండి అనే పిలుపుతో ముందుకు వెళ్తున్నామన్నారు.భారత దేశం 3 వ అతి పెద్ద ఎకానమీ గల దేశంగా అవతరించిందని,నరేంద్ర మోడీ దేశంలో చేస్తున్న అభివృద్ధి చూసి బీజేపీ లో చేరేందుకు కోట్లలో ముందుకు వస్తున్నారని తెలిపారు.బీజేపీ కి మొదటి ప్రాధాన్యత దేశ ప్రజలకు సేవ చేయడం, రెండవ ప్రాధాన్యత పార్టీ, మూడవ ప్రాధాన్యత కుటుంబంగా భావిస్తారన్నారు.యువత బీజేపీ లో చేరండి, ప్రపంచ శక్తిగా బీజేపీ అవతరించేలా చేయాలని పిలుపునిచ్చారు.సెప్టెంబర్ 25 న దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా ఎవరు ఊహించని రీతిలో కోట్లమంది బీజేపీ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో బీజేపీ నాయకులు పెట్టుకున్న టార్గెట్ చేరుకుంటారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లాస్ సత్యనారాయణ, భారతీ య జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్రా వినోద్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ రాథోడ్, నున్న రవికుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సర స్వతి, ఖమ్మం త్రీ టౌన్ ప్రధాన కార్యదర్శి అంకతి పాపారావు, ఖమ్మం 3 టౌన్ ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఖమ్మం నగరంలోని డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రిహాబిటేషన్ బుద్ధ సెంటర్ నందు బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి జాతీయ నాయకులు శ్రీ పొంగలిటి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు, అక్కడ ఉన్నటువంటి వైద్య సిబ్బంది భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది,అనంతరం ఖానాపురం డివిజన్లో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య ఆధ్వర్యంలో బిజెపి జాతీయ నాయకుల పవన్ రెడ్డి సుధాకర్ రెడ్డి పండ్ల వ్యాపారస్తులకు కిరాణా షాపులో యజమానులకు షాపులలో పనిచేసే కార్మికులకు బిజెపి సభ్యత్వాన్ని ఇచ్చి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## వన మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

**- మొక్కలు నాటిన ఎమ్మెల్యే రాగమయి, కాంగ్రెస్ నేత మట్టా దయానంద్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పర్యావరణ పరిరక్షణకు వాతావరణ సమస్యకు పచ్చని చెట్లు దోహదపడతాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడుకుందామని సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద అన్నారు. పెనుబల్లి మండలంలో మండాలపాడు గ్రామంలో వనమహెూత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట దయానంద్ లు పాల్గొన్నారు. మండలపాడు గ్రామంలోని వశిష్ఠ వెంచర్ లో వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాగమయి మొక్కలు నాటారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. వాతావరణ సమతుల్యత పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, పెనుబల్లి ఏఎంసి చైర్మన్ భాగం నీరజ, ఎంపీడీఓ అన్నపూర్ణ, ఎఫ్ఆర్ఒ,అటవీ శాఖ అధికారులు, పెనుబల్లి మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పీఎస్ఆర్ ట్రస్ట్ వరద సాయం





**ఖమ్మం రూరల్ : సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ సాయానికి తోడు తమ వంతు సాయం కూడా అందించాలని సదుద్దేశ్యంతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి చెందిన పీఎస్ఆర్ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వంర్యంలో చేపట్టిన వరద సాయం శుక్రవారమూ కొనసాగింది. ఖమ్మం రూరల్ మండలం శ్రీరాం నగర్, ఎదులాపురం గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి రూ.5000 చొప్పున ఆర్థికసాయంతో పాటు నిత్యవసరాలను సుమారు 45 కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు, పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, చారి, రాజు, భుజంగరావు, రమేష్, శేషు రెడ్డి, సీపీఐ నాయకులు వెంపటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాగ్స్ నోట్ బుక్స్ పంపిణీ చేసిన చింతకాని తాసిల్దార్ అనంతరాజు.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

పరిది లోని చిన్నమండవ గ్రా మంలో ప్రభు త్వ పాఠశాలలో 1వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బుక్స్,బ్యాగులు,పలకలు అందించారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతకాని మండల తాసిల్దార్ కె అనంతరాజు పాల్గొని మాట్లాడుతూ గ్రేస్ సర్వీస్ సొసైటీ విద్యార్థుల కోసం బ్యాగ్స్ నోట్ బుక్స్ ఇవ్వడమనేది చాలా మంచి నిర్ణయమని రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని తాసిల్దార్ కోరారు... గ్రేస్ సర్వీస్ సొసైటీ వారిని తాసిల్దార్ ప్రత్యేకంగా అభినందించారు..వీటిని అందజేసిన బిషప్ జాకబ్ కి పాఠశాల యాజమాన్యం మరియు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు..... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు వసంత, పుల్లారావు, వీరభద్రం సీజీఎం సూపర్వైజర్ ఎర్నెస్ట్ పాల్ చిన్న మండవ పాస్టర్ తంగిరాల దానియేలు నరేష్ గుండ్ల రాంబాబు, అంజయ్య పాల్గొన్నారు...వీటిని అందజేసిన బిషప్ జాకబ్ కి పాఠశాల యాజమాన్యం మరియు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.....

# వరద బాధితుల కోసం ప్రత్యేక కౌంటర్లు

**సూర్య ప్రతినిధి, ఖమ్మం సెప్టెంబర్ 20**

వరద ముంపు ప్రాంతాల్లో ముంపునకు గురై ఇంకా పరిహారం అందని వారి కోసం, ముంపు డివిజన్లో శనివారం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. బ్యాంకు అకౌంట్ నెంబరు తప్పు ఉన్న యెడలసరి చేసుకోవడం కోసం మునిసిపల్ ఆఫీస్ కి రాకుండా వారికి దగ్గరలో ఉన్న డివిజన్ కి వెళ్లి లబ్ధిదారుల జాబితా పరిశీలించు కోవచ్చు , వీరి కోసం ప్రత్యేక కౌంటర్లు 21.9.2024 ఏర్పాటు చేయడం జరిగినది ఈ కౌంటర్లలో ఒక బిల్ కలెక్టర్ ఒక కంప్యూటర్ ఆపరేటర్ వీరిని మానిటర్ చేయడానికి ప్రతి మూడు కౌంటర్లకి సూపర్వైజర్ ఆఫీసర్ లను నియమించడం జరిగినది.

# మండల స్థాయి క్రీడల్లో గెలుపొందిన విజేతలు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 20 :**





మండల స్థాయి ఆటల పోటీల్లో రెండవ రోజు బాలుర విభాగం పోటీలు నిర్వహించడం జరిగినది ఈ పోటీలు కోకో కబడ్డీ వాలీబాల్ బాలురకు నిర్వహించడం జరిగింది ఈ పోటీల్లో విజేతల వివరాలు 70 ఇయర్స్ వాలీబాల్ ఫస్ట్ ప్లేస్ బాలాజీ మోడల్ స్కూల్ సెకండ్ ప్లేస్ గవర్నమెంట్ హై స్కూల్ కల్లూరు అండర్ 14 ఇయర్స్ వాలీబాల్ ఫస్ట్ ప్లేస్ గవర్నమెంట్ హై స్కూల్ కల్లూరు సెకండ్ ప్లేస్ బాలాజీ హై స్కూల్ కల్లూరు కోకో అండర్ 17 ఇయర్స్ ఫస్ట్ ప్లేస్ గవర్నమెంట్ హై స్కూల్ కల్లూరు సెకండ్ ప్లేస్ జెడ్పీఎస్ఎస్ చిన్న కోరుకొండ అండర్ 14 ఇయర్స్ కోకో ఫస్ట్ ప్లేస్ చెన్నూరు. సెకండ్ ప్లేస్ గవర్నమెంట్ హై స్కూల్ కల్లూరు సెకండ్ 14 సంవత్సరాల బాలుర కబడ్డీ ఫస్ట్ ప్లేస్ గోస్ట్ గవర్నమెంట్ హై స్కూల్ కల్లూరు సెకండ్ ప్లేస్ జెడ్ పి ఎస్ ఎస్ చెన్నూర్ ఈరోజు ఆటల పోటీల ప్రారంభ కార్యక్రమానికి కల్లూరు మండల విద్యాశాఖ అధికారి ఎం దామోదర ప్రసాద్ అలాగే సీనియర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పసుమర్తి చంద్ర రావు గారు మండల కార్యదర్శి ఎం చిన్నబాబు ఆర్గనైజ్ సెక్రటరీ బీమా వీరరాఘవయ్య అలాగే మరియొక అతిధి క్రీడలను క్రీడాకారులని పరిచయము చేసుకొని ముఖ్య భూమిక పోషించిన లక్కినేని రమేష్ గారు అలాగే ఇతర పెద్దలందరూ కూడాను., కల్లూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులందరూ కూడాను వారి యొక్క పూర్తి సహాయ సహకా రాలు అందించి రెండవ రోజు క్రీడలను విజయవంతం చేయడం జరిగినది రేపు 17 సంవత్సరాల బాలుర విభాగం 17 సంవత్సరాల బాలికల విభాగం 14 సంవత్సరంలో బాలికల విభాగం 14 సంవత్సరముల బాలుర విభాగం నందు. అథ్లెటిక్స్ అంశములు.

100 మీటర్ల పరుగు పందెం 200 మీటర్ల పరుగు పందెం 400 మీటర్ల పరుగు పందెం 600 మీటర్ల పరుగు పన్ను ఎనిమిది వందల మీటర్ల పరుగు పందెం నిర్వహించబడును లాంగ్ జంప్ షాట్ పుట్ జావలిన్.ఈ అంశములు రేపు విడివిడిగా నిర్వహించబడును కావున వ్యాయామ ఉపాధ్యాయులందరూ కూడాను తమ తమ పిల్లల్ని రేపు ఉదయం 9 గంటల వరకు క్రీడా ప్రాంగణమునకు చేరుకునే విధంగా మీ యొక్క ఏర్పాట్లు చేసుకొనగలరు ఇట్లు కల్లూరు మండల క్రీడల కన్వీనర్ పత్తిపాటి నివేదిత మండల విద్యాశాఖ అధికారి ఎం దామోదర ప్రసాద్ కల్లూరు మండల విద్యాశాఖ కల్లూరు మండల వ్యాయామ విద్యా విభాగం.

# కల్లూరులో సాగునీటి కోసం ధర్నా చేస్తున్న మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

**- రైతులు గండ్లు పూడ్చి తక్షణమే సాగునీరు అందించాలని జల వనరుల శాఖ సర్కిల్ ఎస్సీకి వినతి పత్రం అందిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులు**

**-సాగునీరు అందించి వరి పైరును కాపాడాలి, - కల్లూరులో బి ఆర్ ఎస్ పార్టీ రైతుల ధర్నా**

**-తక్షణమే సాగునీరు రైతన్నలకు అందించి ఎండి పోతున్న వరి పైరును కాపాడాలి**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 20 :**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, కల్లూరు లో శుక్రవారం బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు గ్రామాల రైతులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చంద్రుపట్ల, పోచారం ,తెలుగవరం, చెన్నూరు ,ముచ్చవరం ,వైన్ పురం ,మర్లపాడు ,తదితర గ్రామాలకు చెందిన పలువురు రైతులు తరలి వచ్చి స్థానిక జలవనరుల శాఖ డివిజన్ కార్యాలయం ముందు ఒక గంటకు పైగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా రైతు సంఘం తరఫున బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు మీడియాతో మాట్లాడుతూ, సాగర్ కాల్వ పై పడిన గుంటను పూడ్చి వేయటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర పోతుందని విమర్శించారు. సాగునీరు అందించడంలో మరింత జాప్యం జరిగితే కల్లూరు డివిజన్ పరిధిలో వేలాది ఎకరాల వరి పైరు నెర్రలు ఇచ్చి ఎండి పోతుందని అన్నారు .అవస్థల పై ప్రభుత్వం పాలకులకు జిల్లా అధికారులకు ఏమాత్రం స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .త్వరలో పంట పొలాలకు సాగునీరు అందించక పోతే పొట్ట దశకు వచ్చిన వేలాది ఎకరాల వరి పైరు ఎండి పోయి రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇదే పరిస్థితి ఉంటే ఇక రైతులు ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా గతంలో శ్రీరాంసాగర్ ద్వారా నీళ్లను మళ్లించి పంటలను రక్షించిన ఘనత నాటి సి యం కేసీఆర్ కే ఆ ఘనత దక్కుతుందని రామారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్లక్ష్య ధోరణిని ఇకనైనా విడనాడి సాగర్ ఆయకట్టు పరిధిలో ఎండి పోయే దశలో ఉన్న పంటలను కాపాడాలని, బిఆర్ఎస్ నాయకులు పాలెపు రామారావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సాగర్ డ్యాంలో నిండా నీరు ఉన్నా కూడా పంటలకు సాగునీరు అందించే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదని వారు విమర్శించారు. గండ్లు పూడ్చి సాగు నీరు అందించక పోతే మరోసారి తమ ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కండ్లు తెరచి సాగర్ కాలువ ద్వారా సాగు నీరు రైతన్నలకు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. సాగర్ డ్యాంలో నిండా నీరు ఉన్న పంటలకు సాగునీరు అందించే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదని వారు విమర్శించారు. గండ్లు పూడ్చి సాగు నీరు అందించక పోతే మరోసారి తమ ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి సాగర్ కాలువ ద్వారా సాగు నీరు అందించి రైతులను ఆదుకోవాలని, ఆయన కోరారు .ఈ మేరకు జల వనరుల శాఖ సర్కిల్ ఎస్సీ ఆనంద్ కుమార్ కు రైతాంగం తరఫున వినతి పత్రం అందించారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు రైతులు లక్కినేని రఘు అజయ్ కుమార్,కాటంనేని వెంకటేశ్వరరావు, పెదకంటి రామకృష్ణ ,మేకల కృష్ణ, రావి సూర్యనారాయణ , కొరకొప్పు ప్రసాదు ,పెద్ద పోయిన మల్లేశ్వరరావు, పలు గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం





మధిర, సూర్య మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ 74 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవా పక్షోత్సవాలు" కార్యక్రమం లో భాగంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు మర్మకల్ల స్వర్ణకర్ అధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవ భారత నిర్మాత. స్వామి వివేకానంద వారసులు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా జిల్లాలో తల సేమియా వ్యాధిగ్రస్తులకు బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. సంక్షేమ పథకాలను (సబ్కా సాత్, సబ్కా వికాస్. సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ ) సిద్ధాంతంతో చిట్ట చివరన ఉన్నటువంటి పేదవాళ్లకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం నరేంద్ర మోడీ కృషి అన్నారు. రక్తదాన శిబిరానికి సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నాగేశ్వరావు యువమోర్చ జిల్లా అధ్యక్షులు, అనంత్ ఉపేంద్రర్ గౌడ్ బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు జిల్లా అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు,కుంచం కృష్ణారావు పట్టణ యువమోర్చ అధ్యక్షులు కుక్కల రాము ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ మరియు యువమోర్చ కార్యకర్తలు, పాల్గొన్నారు,

# కాంగ్రెస్ పార్టీ నాయకుడు చావా రామయ్య మృతి

**-పార్టీ జెండా కప్పి పూలమాలనేసిన నివాళులు అర్పించిన**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్**





నేలకొండ పల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని మోటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చావా రామయ్య మృతి చెందాడని విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతి తెలియజేశారు. నేలకొండపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన మైకు రామచంద్రరావు భౌతిక గాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, శాఖమూరి రమేష్, జెర్రిపోతుల అంజనీ కుమార్,జెర్రిపోతుల సత్యనారాయణ, మహబూబ్ పాషా,నవీన్ యాదవ్,షేక్ సోయల్, గడిపల్లి నవీన్,బెల్లం వాసు, బొల్లికొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీరు తక్షణమే అందించాలి...

**-ఎండిపోతున్న పంటలను కాపాడాలి**

**-జల వనరుల శాఖ ఈఈకి వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ నాయకులు**





కల్లూరు సూర్య న్యూస్(సెప్టెంబర్20): వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట పొలాలు నీరు లేక కళ్ళ ముందే ఎండుతుంటే ఆగ్రహించిన రైతులు సాగర్ కాలువకు పడిన గండ్లను మరమ్మత్తులు చేసి తక్షణమే సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని బి ఆర్ ఎస్ ఆధ్వర్యం లో కల్లూరు ఎన్ఎస్పి ఇరిగేషన్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. ఎన్ ఎస్పి కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన వరి ప్రస్తుతం పొట్ట దశలో ఉందని,సాగునీరు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఉపయోగం లేదని రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని ఖండిస్తు మండి పడ్డారు. సీతారామ ప్రాజెక్టు ను హడావిడిగా ప్రారంభించి ఆర్భాటం చేయడమే కానీ ప్రయోజనం లేదన్నారు. తల్లాడ కల్లూరు పెనుబల్లి మండలాల్లో వరితోపాటు మిర్చి,పత్తి,ఇతర పంటలకు సైతం నీరు అందక ఎండిపోతున్నాయి అని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలతో సాగర్ కాలువకు గండ్లు పడటం వల్ల,పంట పొలాల్లో చుక్క నీరు లేకుండా పోయిందని,అధికారుల మధ్య సమన్వయం లేకపోవటంతో రైతులు ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పొట్ట దశలో ఉన్న పంట పొలాలను కాపాడేందుకు గండ్లను మరమ్మత్తులు చేసి తక్షణం సాగర్ జలాలను విడుదల చేయాలని రైతులు జలవనరుల శాఖ ఈఈ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు,మాజీ జడ్పీటీసీ లు కట్టా అజయ్ కుమార్, లక్కినేని రఘు,మేకల కృష్ణ కాటంనేని వెంకటేశ్వరరావు,షేక్ కమ్లి, పెడకంటి రామకృష్ణ,కొరకొప్పు ప్రసాద్,సిహెచ్ కిరణ్,రైతులు వల్లభనేని రవి,దేవరపల్లి భాస్కరరావు, నర్వనేని అంజయ్య గొల్లమందల ప్రసాద్ ,రావి సూర్యనారాయణ, పెద్దబోయిన మల్లేశ్వరరావు, వాసిని నారాయణరావు ,జక్కంపూడి కిషోర్, వల్లభనేని శ్రీనివాసరావు, కుక్క అంజన్ రావు,బండి వెంకటి, జానపాటి రామారావు,కస్తాల రాజేంద్ర పసాద్,మోదుగు వీరయ్య తాళ్లూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయండి

## -మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్, మట్టె గురుమూర్తి



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఈనెల 19న మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్రవ్యాప్త మాదిగల మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు కొడారి ధీరన్, మట్టె గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలోని బాలాజీ నగర్ లో జరిగిన మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగ జేఏసీ ని ఏర్పాటు చేసి నిరంతరం జాతి హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్లను రాష్ట్రాలకు వర్గీకరించుకునే అవకాశం కల్పిస్తూ తీర్పును ఇవ్వడంతో పాతకాలం ఏబిసిడి వర్గీకరణకు దూరంగా జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు సమన్యాయం కలిగేలా వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మట్టె గురుమూర్తి మాట్లాడుతూ 30 ఏళ్ల మాదిగ ఉద్యమం సుప్రీంకోర్టు తీర్పుతో విజయతీరాలకు చేరిందని ఎస్సీలలోని మరే కులానికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం కులగనన చేపట్టి ఎవరి కులాభం జనాభా ఎంత ఉంటే వారికి అంత వాటా వచ్చేలాగా వర్గీకరణ విభజన చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ జేఏసీ తలపెట్టిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ డిమాండ్ ను జిల్లాలను యూనిట్ గా తీసుకొని రిజర్వేషన్లను వర్గీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న మాదిగల మేలుకొలుపు యాత్రలో జాతి బిడ్డలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఆడెపు ఎల్లయ్య, కోంద్రు ఉపేందర్, భాస్కర్, మనోజ్ కుమార్, వంశీ, ప్రవీణ్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలో శ్రీ గ్లోబల్ విద్యార్థుల విజయం...

**-హోరాహోరీగా తలపడిన ఇరుజట్లు...**



చింతకాని సూర్య మేజర్ న్యూస్:- మండల స్థాయి క్రీడ పోటీలు రెండో రోజు శుక్రవారం లచ్చగుడెం ఉన్నత పాఠశాల ఆవరణములో హోరా హోరీగా సాగాయి....గడచిన 2 రోజులుగా చక్కని ఆటను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆటలు పోటీలు ఆకట్టుకున్నాయి ఈ తరహాలో విద్యార్థులను తీర్చి దిద్దిన ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణలో హోరాహోరీగా ఇరు జట్లు తలపడ్డాయి ఈ క్రమంలో సీనియర్ మహిళా విభాగంలో శ్రీ గ్లోబల్ విద్యార్థులు జట్టు ఫైనల్ లో జిల్లా పరిషత్ లచ్చగూడెం మహిళా జట్టుపై 34 పాయింట్లు తేడాతో గెలుపొందారు గార్లపాటి సుస్మిత కెప్టెన్ సారధ్యంలో శ్రీ గ్లోబల్ విద్యార్థులు మొదటి నుంచి లీగ్ మ్యాచ్ లో వరస విజయాలతో ఫైనల్లో చేరి ప్రత్యర్థి జట్టు అయిన లచ్చగూడెం జట్టును ఓడించారు కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి సాధించిన శ్రీ గ్లోబల్ విద్యార్థులను కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి ప్రిన్సిపాల్ తన్నీరు రామారావు పలువురు అభినందించారు

# ఏచూరి జీవితం ఈనాటి తరానికి ఆదర్శం

## -సీతారాం ఏచూరి సంస్మరణ సభలో వక్తల ఉద్బోధ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఎస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మంచికంటి హాల్ లో జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభ జరిగింది. దీనికి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కన్వీనర్ ఎం సుబ్బారావు అధ్యక్షత వహించారు. తొలుత ఎల్ వి రావు వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త గా ఎస్ ఎఫ్ ఐ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వీరయ్య పాల్గొన్నారు. సీతారాం ఏచూరి ఇచ్చిన అధ్యయనం - పోరాటం నినాదం ఈ నాటి విద్యార్థి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచింది. చదువుతూ పోరాడు-చదువుకై పోరాడు నినాదం కూడా ఏచూరి ఇచ్చినదే. అందరికీ విద్య అందరికీ ఉద్యోగం లక్ష్యం అనే నినాదం అన్ని వర్గాల మన్ననలను అందుకుంది. విద్యార్థి సమ్మెల యెడల ఏచూరి చేసిన దిశా నిర్దేశం విద్యార్థి సంఘాలకు మార్గ దర్శకంగా నిలిచింది. అత్యంత ప్రతిభావంతుడైన ఏచూరి ఎర్ర జెండాయే నా మార్గం అని నమ్మి విప్లవ మార్గం పట్టాడు. ఎన్నో ప్రతిభా పాటవాలు ఉన్నా తన స్వంత ప్రయోజనం మాని మార్క్సిజం లెనినిజం వెలుగులో కష్ట సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ దుష్ఫలితాలు కనిపిస్తున్న నేడు సీతారాం పోరాటం లేని లోటు తీరనిదని అన్నారు.సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ దుష్ఫలితాలు కనిపిస్తున్న నేడు సీతారాం పోరాటం లేని లోటు తీరనిది. కులం మతం యొక్క పెడదోరణులపై పోరాటమే ఆయనకిచ్చే నిజమైన నివాళి. కోసం నిరంతరం శ్రమించాడని నాటి సుందరయ్య ప్రియ శిష్యులలో ఒకరు ఏచూరి అని భారతీయ తత్వ శాస్త్రాన్ని, అర్థశాస్త్రాన్ని అధ్యయనం చేసి ఈ దేశ ప్రజలకు భారతీయతను అన్వయించి భారతీయ తరహా సోషలిజంను ఆయన ఉద్బోధించారన్నారు. అత్యంత మేథా సంపన్నుడైన ఏచూరి జీవితం ఈనాటి యువతరానికి ఆదర్శం. అలాంటి సీతారాం ఏచూరీలు మన యువతరానికి ఈనాడు అవసరం అని పేర్కొన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ దుష్ఫలితాలు కనిపిస్తున్న నేడు సీతారాం పోరాటం లేని లోటు తీరనిది. కులం మతం యొక్క పెడదోరణులపై పోరాటమే ఆయనకిచ్చే నిజమైన నివాళి. అద్దంకి విప్లవ కుమార్ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో గతంలో ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం లో పని చేసి ఇప్పుడు వివిధ రంగాలలో స్థిరపడిన అనేకమంది ప్రముఖులు అత్యధికంగా పాల్గొన్నారు.

# కోతులకు పెట్టిన వైరు తాకి విదుద్ఘాతంతో రైతు మృతి..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్20) మండలంలో కోతుల బెడద నుండి తప్పించుకోవటానికి పక్క చేను రైతు వేసిన విద్యుత్ తీగ కాలుకి తాకి విద్యుద్ఘాతంలో మరో రైతు మృతి చెందిన ఘటన సింగరేణి మండలం కొత్తూరుతండాలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తూరుతండాకు చెందిన యువరైతు దారావత్ హతీరాం(41) పత్తి చేనులో నీరు పెట్టటానికి చేనుకు వెళ్ళాడు.హతీరాం చేను పక్కనే ఉన్నమరో రైతు తన పంటను రక్షణకోసం కోతుల బెడద తప్పించుకోవటానికి జీవ వైరును అమర్చి దానికి తక్కువ మోతాదు విద్యుత్ ప్రసరణ చేశాడు.చేనులో పనులు నిర్వహిస్తున్న హతీరాం కోతులను తరుముతూ కోతులకు పెట్టిన వైర్లు ఉన్న ప్రాంతానికి వెళ్ళటంతో కాలికి వైర్లు తాకి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.వర్షం వస్తున్నా చేనుకు వెళ్ళిన హతీరాం ఇంటికి రాకపోవటంతో భార్య నాగమణి భర్తకు ఫోన్ చేసింది.ఫోన్ ఎత్తక పోవటంతో ఆమె కుటుంబ సభ్యులను తీసుకోని చేను వద్దకు వెళ్ళగా చేనులో విద్యుత్ వైర్లు తాకి పడిపోయి ఉన్నాడు. వైర్లకు విద్యుత్ ప్రసరణను నిలిపి వేసి చూడగా అప్పటికే హతీరం మృతి చెందాడు. మృతునికి భార్య నాగమణి, 6వ తరగతి చదువుతున్న కుమారుడు భవ్యన్,4వ తరగతి చదుతున్న కుమార్తె దీక్షిత ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటల సందర్శించిన డాక్టర్ బిఎన్ రావు శాస్త్రవేత్త

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్



సత్తుపల్లి మండలంలో నారాయణపురం గ్రామంలోని శీలపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మొరంపూడి స్వర్ణ లత ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించి అయిల్ పామ్ తోటలలో ఉన్న కాండం తడి తెగులు ఈ తెగులు ఆశించిన మొక్కల మొదల్లో పగుళ్ల నుంచి ముదురు గోధుమ రంగులో ఉన్న ద్రవం కారుతుంది మధ్య వరుసలోనీ ఆకులు ముదురు గోధుమ రంగులో కీ మారుతాయి తెగులు ముదిరే కొద్ది కాండం బెరడు క్రింద ఉండే కణజాలం పూర్తిగా కుళ్లిపోయి మోపులోని విచ్చుకొని ఆకులు మరియు వాటి కింద ఉన్న లేత ఆకులు వడలి చనిపోతాయి. ఈ తెగులు సోకిందా లేదా తెలుసుకోవటానికి ఇనుప కడ్డీ తొ మొదలు దగ్గరా కాండం పై బలంగా గుచ్చినచో భరించ లేని దుర్వాసన వస్తుంది. మిగిలిన త్వరిత గతిన ఆకులు ఎండిపోతాయి,కణజాలం అంతా కుళ్ళిపోతుంది.యాజమాన్యం తెగులు సోకి చనిపోయిన చెట్లను తోట నుండి తీసివేసి పూర్తిగా కాల్చివేయాలి సిఫారసు చేసిన మోతాదులు పాటిస్తూ తోటకు మెరుగైన నీటి పారుదల సదుపాయం కల్పించాలి తోటను నీటి ముంపునకు గురి కాకుండా చూసుకోవాలి తెగులు ప్రారంభ దశలో ఉన్నట్లుయితే కాండమునకు శస్త్ర చికిత్స చేసి రక్షించు కోవచ్చు కాండం శస్త్ర చికిత్స పదునుగా ఉన్న గడ్డపార తో కాండము పై గాటు పెట్టి కుళ్లిన కణజాలం పూర్తిగా తీసివేయాలి దానిని అనుకున్నా ఆరోగ్య కరమైన కణజాలని తీసివేసి దానిపై కార్బండజం ఒక గ్రాము మరియు మొనొక్రోటోపాస్ ఒక ఎంఎల్ ల మిశ్రమాన్ని పూసి ఆపై వేడిగా ఉన్న కొల్తారు పూసి తరువాత ఇసుక మరియు సెమెంటు కలిపి మిశ్రమం తొ బొరియను పూర్తిగా మూసి వెయ్యాలి మరల పైనా వివరించిన విధంగా పది నుండి పదిహేను రోజుల వ్యవధిలో మరోసారి చేసుకొవాలి స్ట్రెప్టో మైసిన్ పది గ్రాముల లీటరు నీటిలో కలిపి లేదా గ్లొయెట్ పది ఎంఎల్ మందుని తొంభై ఎంఎల్ నీటిలో కలిపి కాండం ద్వారా చెట్టుకి ఎక్కించి లేదా ఎనభై ఎంఎల్ మందుని 40 లీటరు నీటిలో కలిపి మొక్క పాదులో పోసుకొని గాని ఈ తెగులు నివారించవచ్చు కాండం తడి తెగులు , మువ్వ కుళ్ళు వాటి ని గురించి వివరించారు వాటి నివారణ చర్యలు తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్య క్రమంలో పాల్గొన్న అధికారాలు బీఎన్రావు సీనియర్ సైంటిస్ట్ ఐఓఆపీఆర్ rtd జిల్లా ఉద్యానవన అధికారి ఎంవీ మధుసూదన్ రావు జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ బాలకృష్ణ డిస్టిక్ ఆఫీసర్ రాజ శేఖర్ రెడ్డిపివి కృష్ణారావు ఏరియా అధికారి రైతులు శీలపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంపటి లక్ష్మి నారాయణ మందపాటి వెంకటరెడ్డి తుంబూరు ఉమ మహేశ్వరరెడ్డి బండి శ్రీనివాస్ రెడ్డి గోర్ల చెన్న రెడ్డి పుచ్చకాయల సోమిరెడ్డి యలమంచిలి మహేశ్వరావు మోరంపూడి స్వర్ణలత బాపు రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల దృష్టిని మళ్ళించడానికే జమిలి ఎన్నికలు

## -ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా బాట పట్టాలి

## -అట్టహాసంగా ప్రారంభమైన సిపిఎం శాఖా మహాసభలు

## - సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):-







కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వం "ఒకే దేశం-ఒకే ఎన్నిక" విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలప డంపై సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్‌లు మండిపడ్డారు. ఈ నిర్ణయం దేశ సమాఖ్య వ్యవస్థను బలహీనపరుస్తుందని తెలిపారు. శుక్రవారం స్థానిక ఖమ్మం నగరంలోని 29వ డివిజన్‌లో లక్ష్మినారాయణ అధ్యతన జరిగిన సిపిఎం పార్టీ శాఖా మహాసభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ మహాసభల సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం వెనుక రహస్య ఎజెండా వున్నదని విమర్శించారు. సమాఖ్య వ్యవస్థను తటస్థం చేసేందుకు కేంద్రానికి విశేష అధికారాలు కట్టబెట్టేందుకు రహస్య ఎజెండాను రూపొందించారని తెలిపారు. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వైవిధ్యాన్ని నాశనం చేసేందుకే ఒకే ఎన్నిక నినాదాన్ని అందిపుచ్చుకున్నారని వారు తెలిపారు.ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రతి ఒక్కరూ ఎర్రజెండా బాటలో నడవాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ శాఖా మహాసభలు జరుగుతున్న తరుణంలో పార్టీని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి విస్తృతపర్చాలన్నారు. వర్గ పోరాటాల ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా సమాయత్తం కావాలన్నారు. పార్టీ క్రమ శిక్షణ, నైతికత, పట్టుదల, దీక్షాదక్షతను అలవర్చుకోవాలన్నారు. తొలుత మహాసభల సందర్భంగా పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి నివాళులర్పించి ఎర్ర జెండాను ఎగురవేశారు. స్థానిక 3 టౌన్‌లో ఆదిలక్ష్మీ కోల్డ్ స్టోరేజీలో 29వ డివిజన్ మిర్చి ఎగుమతి, కోల్డ్ స్టోరేజ్ శాఖల మహాసభలు జరిగాయి. సిపిఎం పార్టీ మహాసభలు ప్రతి 3 సం.లకు ఒకసారి జరుగుతాయని, ఈ మహా సభలు గ్రామం, వార్డు స్థాయినుంచి మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరుగుతాయని, గత 3 సం.లుగా పార్టీ చేసిన కార్యక్రమాలు, నిర్మాణం సమీక్షించుకొని భవిష్యత్‌లో మరింత ముందుకు పోవడం కోసం అనేక చర్చలు ఈ మహాసభల్లో జరుగుతాయని, భవిష్యత్‌లో పార్టీ బలోపేతం కోసం చర్చలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ మహాసభల్లో నూతన శాఖా కార్యదర్శులుగా 29వ డివిజన్ శాఖా కార్యదర్శిగా నూకల నాగేశ్వరరావు, మిర్చి ఎగుమతి శాఖ కార్యదర్శిగా హెచ్చు బుజ్జి, కోల్డ్ స్టోరేజి శాఖా కార్యదర్శి మీనల మల్లిఖార్జున్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బందారు యాకయ్య, సిపిఎం మండల కమిటి సభ్యులు శీలం వీరబాబు, నూకల నాగేశ్వరరావు, పి.స్వామి, నలమాసు వీరస్వామి, కుర్రా రవి తదితరులు హాజరైనారు.

# అనారోగ్యంతో వ్యక్తి మృతి (35)

కల్లూరు సూర్య మేజర్ న్యూస్ :



కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల జీ డీ పీ పల్లి గ్రామానికి చెందిన భానోత్ రమేష్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, తన నివాస గృహం జీ డీ పీ పల్లి గ్రామంలో మృతి చెందారు.రామేష్కు భార్య దేవీ వీరికి ఇద్దరు కుమార్తెలు మోగిత, కుందన ఉన్నారు .విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు రమేష్ మృత దేహనికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అందులో బాగంగా, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.

## విద్య, వివాహాలకు సహాయం పొందేందుకు దరఖాస్తులు చేయండి

### పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించడమే ధ్యేయం

### ట్రస్ట్ అధ్యక్షులు చారుగుండ్ల దేవిప్రసాద్



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** పేద ఆర్యవైశ్యులకు విద్య, వివాహాల సమయంలో సహాయం కోరే పేద ఆర్యవైశ్యుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు శ్రీ వాసవీ ఆర్యవైశ్య విద్య, వివాహ సహాయ ట్రస్ట్ అధ్యక్షులు చారుగుండ్ల దేవిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేద ఆర్యవైశ్యులకు సహాయం అందించడమే ట్రస్ట్ ధ్యేయమని తెలిపారు. విద్య, వివాహాలకు ఆర్థిక సహాయం అందించే సదుద్దేశ్యంతో 2012 సం॥లో ట్రస్ట్ ఏర్పాటు చేశామని, దాని ద్వారా ఇప్పటి వరకు సుమారు 290 మంది విద్యార్థులకు విద్య కోసం, 15 మంది మహిళల వివాహాల నిమిత్తం రూ.15 లక్షలు అందచేశామన్నారు. ఈ ఏడాది కూడా పేద ఆర్యవైశ్యుల పిల్లలకు విద్య, వివాహాల సమయంలో సహాయం అందించే నేపథ్యంలో దరఖాస్తులు కోరుతున్నమని తెలిపారు. పాల్వంచ, కొత్తగూడెం, చండ్రుగొండ, ములకలపల్లి, దమ్మపేట, బూర్గంపహాడ్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద ఆర్యవైశ్యులు ఈ నెల 30వ తేది లోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెం.98481 83804, 98487 23131, 98480 71423, 94409 91682 లకు సంప్రదించాలని తెలియచేశారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా అన్నప్రసాద దాన కార్యక్రమం





**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మునిపాలిటీ పరిధిలోని 25 వ వార్డు గాజులరాజం బస్తీలో మహా అన్నప్రసాద దాన కార్యక్రమాన్ని గురువారం ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గణపతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు మండపం వద్ద అన్నదాతలు మాట్లాడుతూ గణనాథుని మండపం వద్ద ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్సవ కమిటి సభ్యులకు, అలాగే వార్డు ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాహెర బేగం, మాజీ కౌన్సిలర్ యూసుబ్, కొదురుపాక రమేష్, పిల్లి రామస్వామి, పెద్దపల్లి కొమరయ్య, ఏర్వా శివకుమార్, కటుకూరి రవి, కటుకూరి శ్రీనివాస్, గబ్బర్, కొండ్ర శేఖర్, కప్పల రాజేష్, శ్రీకాంత్, వార్డులోని మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోండి

### ఇల్లందు మున్సిపల్ కమిషనర్ యాదగిరి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఇల్లందు మున్సిపాలిటీ కమిషనర్ యాదగిరి కోరారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం కులవృత్తులైన వడ్రంగి, కార్పెంటరి, కమ్మరి, స్వర్ణకారులు, కుమ్మరి, మేదరి, చర్మకారులు, నాయి బ్రాహ్మణులు, రజకులు, గంగపుత్రులు, దర్జీలు తదితరులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అయితే సదరు కుల వృత్తుల వారు ప్రస్తుతం ఆయా వృత్తుల్లో పనిచేస్తూ ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగులు అనర్హులని, ఈ ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ రుణాలను పొంది ఉండరాదని ఆయన తెలిపారు. అదేవిధంగా వయసు 18 సంవత్సరాలు దాటి ఉండి కుటుంబంలో ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని యాదగిరి తెలిపారు. ఆన్లైన్ కేంద్రం ద్వారా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తదితర పత్రాలను జత చేయవలెనని అన్నారు. ఈ పథకం మూలంగా ప్రధానమంత్రి విశ్వకర్మ గుర్తింపు కార్డు, నైపుణ్య అభివృద్ధి సర్టిఫికెట్, టూల్ కిట్ ప్రోత్సాహం, రుణ సహాయం, డిజిటల్ లావాదేవీల సహాయం, మార్కెటింగ్ మద్దతు తదితర ప్రయోజనాలు ఉంటాయని కమిషనర్ తెలిపారు.

## స్వచ్ఛత హి సేవ 3వ రోజు శ్రమదాన కార్యక్రమం






### వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో వార్డ్ కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ మూడవరోజు కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. న్యూగొల్లగూడెంలోని రాజీవ్ గృహకల్పలో ఉన్న పార్కులోని చెత్తాచెదారాన్ని, పిచ్చిముక్కలను వార్డు ప్రజల సహకారంతో తీయించారు. ఈ సందర్భంగా వార్డులో ఉన్న ప్రజలు ప్రతిఒక్కరు వారానికి 2 గంటలు మన వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఓ సరిత, వార్డు జవాన్ లక్ష్మణ్, ఆర్పి అనిత, మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు పవన్, శైలజ, సత్యవతి, సరిత, లక్ష్మి, లక్ష్మన్న, గౌసియా, అనిత, బేగం, టెంట్ శ్రీను, రాజు, బాలు, హరి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘంలో రుణం తీసుకొన్న ప్రతిరైతుకు రుణమాఫి పథకం అమలు చేయాలి

### సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు




**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** సొసైటిలో గతంలో రుణం తీసుకొన్న ప్రతి రైతుకు ఇటివల ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫి పథకం అమలు చేయాలని సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు అన్నారు. శుక్రవారం స్థానిక హౌసింగ్‌బోర్డులో గల ది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కొత్తగూడెం కార్యాలయంలో మండె వీరహనుమంతరావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణ పరిమితి ప్రకారం రుణ మంజూరి చేయుటకు అవసరమగు నిధులను కొత్తగూడెం సంఘంనకు విడుదల చేయాలని ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకుని కోరూతు తీర్మానం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇట్టి తీర్మానమును కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని, తీర్మాణములను బ్యాంకు, ప్రభుత్వం వారికి పంపించామన్నారు. సంఘం ద్వార ఇప్పటి వరకు రూ. 1.60 కోట్ల విలువగల ఎరువులను రైతులకు ఎం.ఆర్.పి ధరలకు ఇచ్చినట్లు తెలిపారు. రైతులకు అవసరమగు అన్ని రకాల ఎరువులు సంఘంలో నిల్వ ఉన్నాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు వేల్పుల మల్లేష్, కర్నాటకపు రాంచందర్‌రావు, తీట్ల విజయకూమారి, పోటు వెంకటేశ్వరరావు, గుగులోతు విజయ, కంటెం సత్యనారాయణ, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య పాల్గోన్నారు.

## 23వ వార్డులో ఆరు గల్లీల రోడ్ల నిర్మాణం పూర్తి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** మున్సిపాలిటీ పరిధిలోని 23 వ వార్డు కూలీ లైన్లో మిగిలిపోయిన వివిధ గల్లిల రోడ్లు పూర్తి అయినట్లు వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశాలలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ 23వ వార్డులో 6 గల్లీల రోడ్లకు గత సంవత్సరం క్రితం నిధులు మంజూరు చేపించి టెండర్లు పూర్తి చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని, ఆ తర్వాత శాసనసభ, పార్లమెంటు, శాసనమండలి ఎన్నికల పేరుతో వివిధ రకాల కోడ్స్, వర్షాల కారణంగా పనులు ఆగిపోవడంతో తాను అధికారులకు సమస్యని అనేకసార్లు వివరించి త్వరగా రోడ్లు పూర్తి చేయమని కోరినట్లు తెలిపారు. డాక్టర్ రామకృష్ణ హాస్పిటల్ లైన్ కుప్పలమల్లమ్మ లైన్లో గడ్డం రాజయ్య ఇంటి పక్క గల్లి రోడ్డు వేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా బొల్లం చంద్రమౌళి ఇంటి పక్క గల్లి రోడ్డు, చౌదరి హాస్పిటల్ లైన్ ఓం ప్రింటింగ్ ప్రెస్ శ్రీకాంత్ ఇంటి పక్కన గల్లీ రోడ్డు, బజాజ్ ఎలక్ట్రానిక్స్ లైన్‌లో మిడిదొడ్ల హరినాథ్ చిప్ప వాసు గల్లీ రోడ్డుతో పాటు సాయినగర్‌లో డాక్టర్ వెంకన్న హాస్పిటల్ లైన్ రోడ్, ఇండియన్ గ్యాస్ వెనకాల గల్లీ రోడ్డు తదితర గల్లీల రోడ్లను పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందన్నారు. మహిళా సోదరీమణులకు మీటింగ్స్‌కు చిన్నచిన్న ఫంక్షన్స్ కోసం మంజూరైన కమ్యూనిటీహాల్‌ను తక్షణమే పనులు ప్రారంభించి నిర్మాణం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కి, ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు. ఈ సందర్భంగా వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కౌన్సిలర్‌ను వార్డు పెద్దలు, మహిళలు అభినందించారు.

## నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకునికి సన్మానం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆత్మీయ సోదరుడు నాగార్జున జిల్లా కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డిని స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.శుక్రవారం మున్సిపల్ పరిధిలోని సత్యనారాయణపురం దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలోని ఆంబజార్ ప్రముఖ వ్యాపారవేత్త అద్దంకి రవికుమార్ ఆహ్వానం మేరకు ఆయన జ్యువెలరీ దుకాణాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు గౌరిశెట్టి కృష్ణ (మాయ),కాంగ్రెస్ నాయకులు పడిదల నవీన్,ఆర్యవైశ్య సంఘం నాయకులు పాబోలు మణికిరణ్,యెలుగూరి వినోద్,అప్పన్న ఉమా శంకర్ వెంకట రెడ్డిని సన్మానించారు.

# ఉత్సాహంగా ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

### విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన హెచ్ఎం, కన్వీనర్ రవిలాదేవి

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)** – మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం, శుక్రవారం రెండు రోజులు విజయవంతంగా జరిగి ముగిశాయి. బూర్గంపాడు మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీల్లో విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. సీనియర్ కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి ఎంజెపిటిబిసి భద్రాచలం, ద్వితీయ బహుమతి ప్రగతి స్కూల్ సారపాక కైవసం చేసుకుంది. అదేవిధంగా సీనియర్ ఖోఖో విభాగంలో మొదటి బహుమతి ఎంజెపిటిబిసి భద్రాచలం, రెండవ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నకిరిపేట కైవసం చేసుకుంది. సీనియర్ వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి ఏహెచ్ఎస్ ఉప్పుసాక, రెండవ బహుమతి జడ్పిహెచ్ఎస్ మొరంపల్లి బంజర కైవసం చేసుకుంది. అదేవిధంగా జూనియర్ విభాగంలో కబడ్డీ క్రీడలో మొదటి బహుమతి జిహెచ్ఎస్ బూర్గంపహాడ్ , రెండో బహుమతి జడ్పిహెచ్ఎస్ సారపాక కైవసం చేసుకుంది. ఖోఖో క్రీడలో మొదటి బహుమతి జెడ్పిహెచ్ఎస్ నకిరిపేట, రెండవ బహుమతి ఎంజెపిటిబిసి భద్రాచలం కైవసం చేసుకుంది. వాలీబాల్ క్రీడలో మొదటి బహుమతి ఏహెచ్ఎస్ ఉప్పుసాక , రెండవ బహుమతి జడ్పీహెచ్ఎస్ మొరంపల్లి బంజర కైవసం చేసుకుంది.



అదేవిధంగా అథ్లెటిక్స్ క్రీడల లో 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, షాట్ పుట్ అంశాల్లో ఎంజెబిటిబిసి భద్రాచలం, ఏహెచ్ఎస్ ఉప్పుసాక, ప్రగతి స్కూల్, జడ్పీహెచ్ఎస్ నకిరేపేట, జిహెచ్ఎస్ బూర్గంపహాడ్ క్రీడాకారులు తమ ప్రతిభను చూపారని, మండల స్థాయి క్రీడలు ఇంత దిగ్విజయంగా నిర్వహించడంలో సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులకు, విజేతలైన క్రీడాకారులకు ధన్యవాదములు అభినందనలు తెలియజేసినట్లు బూర్గంపహాడ్ మండల స్థాయి క్రీడలకు కన్వీనర్ రవిలాదేవి తెలియజేశారు. క్రీడలు ముగింపు సందర్భంగా జరిగిన అభినందన సభలో మండల స్థాయి క్రీడల ఆర్గనైజర్ పి. విద్యాసాగర్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులైన యనమదల వేణుగోపాల్, బైటి బాబురావు, బి కృష్ణ, ఏం రాము, ఈశ్వర్, పూర్ణచంద్రరావు, మల్లికార్జున్, జనార్ధన్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమయపట్టిక ఏర్పాటు



**కరకగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**– మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో తహసీల్దార్ నాగప్రసాద్ ప్రత్యేక చొరవతో ఆర్టీసీ డీఎంతో కలిసి సమయ సూచిక పట్టికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ మండల ప్రజల కొరకు ఏ సమయంలో బస్సు వస్తుందో తెలియక ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి రావడంతో ఆర్టీసీ డిఎం తో మాట్లాడి అనేక సందర్భాలలో అయినను కలిసి మండలంలో స్టాపుల వద్ద సమయపట్టికను ఏర్పాటు చేయడం జరిగిందని అయన తెలిపారు. అలాగే మండల ప్రజలకు కరకగూడెం నుండి హైదరాబాద్ వరకు బస్ సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు ఆర్టీసీ డిఎం కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మారుతీ, మండల నాయకులు ఇక్బాల్ హుస్సేన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**– ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన సంఘీభావం తెలిపి



మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 60 ప్రకారం 17 సంవత్సరాలు దాటిన ఉద్యోగస్తులను డిపిఓ లుగా గుర్తించాలని కనీస వేతనం అమలు చేయాలని, ఆరోగ్యశ్రీ ఉద్యోగులు చేస్తున్న పోరాటం న్యాయమైనదని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వారు చేస్తున్న ఆందోళన ఉధృతమైతే హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం తాత్సారం చేయకుండా తక్షణమే చర్చలు జరిపి సానుకూలంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ ఉద్యోగస్తులు చేస్తున్న పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు పొందుతున్న ప్రజల మద్దతు కూడా కూడగట్టి భవిష్యత్తు పోరాటాల్లో భాగస్వామ్యం అవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ నాయకులు చప్పిడి శ్రీనివాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగం సమస్యలను పరిష్కారించడంలో ప్రభుత్వం విఫలం

### ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా నాయకులు వంశీ

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నా విద్యా రంగం సమస్యలను పరిష్కారించడంలో ప్రభుత్వం విఫలమైందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ అన్నారు. శుక్రవారం జరిగిన అఖిల భారత విద్యార్థి సమైక్య నాయకుల సమావేశంలో వంశీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటికి విద్యా శాఖకు మంత్రిని కేటాయించకపోవడం శోచనియమన్నారు. మార్పు అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగంలో మార్పులు చెయ్యాలని అనిపించడంలేదా అని ప్రశ్నించారు. పాఠశాల విద్యా వ్యవస్థలో మౌలిక వసతులు కరువైయ్యాయని, గత ప్రభుత్వంలో ఉన్న పరిస్థితులే కనిపిస్తున్నాయన్నారు. పలు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, సంక్షేమ హాస్టల్ లలో వార్డెన్లు సమయపాలన పాటించకుండా వ్యవహారిస్తున్నారని, మండల విద్యా శాఖ అధికారి బదిలీల్లో వేరే ప్రాంతానికి వెళ్లి, జూలూరుపాడు విద్యాశాఖ అధికారిగా కొనసాగుతు స్థానిక పరిస్థితులను చూసి చూడనట్లుగా వ్యవహారిస్తున్నారని విమర్శించ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలపై దృష్టి సారించి




పరిష్కరించాలని,జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాల, వసతి గృహాలను సందర్శించాలని డిమాండ్ చేసారు. వర్షాకాలం సీజన్ లో జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల్లో సంక్షేమ హాస్టల్ లలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, శానిటేషన్,చెత్తాచెదారం లేకుండా చర్యలు ఆదేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శ్రీనివాసరావు, సాయి తేజ, రామ్ చరణ్ తేజ,హేమంత్ నాయక్ , బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిధిలో పినపాక శాసన సభ్యులు పాయం విస్తృత పర్యటన







### వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

### పలు గ్రామాలలో నూతన సిసి రోడ్లు ప్రారంభోత్సవం

### అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

### పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – మండల పరిధిలోని వివిధ పంచాయతీలలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం పర్యటించి, మర్కోడు పంచాయతి పరిదిలో మూడు సీసి రోడ్లు,నడిమిగూడెం పంచాయతి పరిదిలో నాలుగు సీసి రోడ్లు, రాఘవపురం పంచాయతీ పరిధిలో, పాతూరు పంచాయతీ పరిధిలో సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం వర్కోడు రాఘవపురం పాతూరు రామానుజగూడెం పంచాయతీ కార్యాలయాలలో వివిధ శాఖల అధికారులతో ప్రజల సమక్షంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరుతున్నయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉన్నదని ప్రజల ద్వారా తెలుసుకున్న ఆయన వెంటనే వారం రోజుల్లో ఆ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాలలో పారిశుద్ధ్య పనులు వీధిలైట్లు బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అలాగే అంగన్వాడి కేంద్రాల పనితీరును అలాగే మౌలిక వసతులను అడిగి తెలుసుకుని ఆయా సమస్యల సంబంధించి నివేదికలను వెంటనే అందించాలని ఆదేశించారు. అలాగే రుణమాఫీ కానీ వారు ఎవరు అధైర్య పడవద్దని కొన్ని సాంకేతిక కారణాలు ఆధార్ లింకు లేకపోవడం వలన మాఫీ కాలేదని ఆ ప్రక్రియ కొనసాగుతూనే ఉందని ప్రతి ఒక్కరికి రుణమాఫీ అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని, పాము కాటుకు తేలు కాటుకు సంబంధించిన వైద్యం అందుబాటులో ఉండాలని వైద్యాధికారిని ఆదేశించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి అభివృద్ధి జరగాలని అందుకు ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పని చేసినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను 99% శాతం చేశామన్నారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి రూ 5 లక్షల చొప్పున హామీ ఇవ్వడం జరిగిందని. ఈనెల 22వ తారీకు నుండి ఇందిరమ్మ గృహాలకు దరఖాస్తులు, కొత్తరేషన్ కార్డులకు అక్టోబర్ 2వ తారీఖు నుండి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి పథకాలు వర్తింప చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువకులకు జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు తాగునీరు, సాగనీరు, విద్యా, వైద్యం ఇలా ఏ సమస్య లేని రాష్ట్రంగా రూపుదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ 2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతు బాంధవుడుగా కీర్తి గడిచారని అన్నారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తాసిల్దార్ శకుంతల, ఎంపీడీవో శ్రీను, డిప్యూటీ తహసిల్దార్ అనూష ,ఆర్ఐ బుల్లిబాబు రామయ్య,వైద్యాధికారి రేవంత్,విద్యుత్ శాఖ ఏఈ రమేష్,వ్యవసాయశాఖ అధికారి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం రామ నర్సయ్య సీనియర్ నాయకులు ఎండి అతహర్, మండల ప్రచార కో కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ పడిగ సమ్మయ్య మండల నాయకులు తాళ్లపల్లి వెంకన్న, తులం ముత్తి లింగం,మాజీ వైస్ ఎంపీపి రేసు ఎల్లయ్య, నులకతాటి శ్రీను, భరత్, రవి శేఖర్ వీరభద్రాచారి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

**ఐఎఫ్టియుజిల్లా అధ్యక్షులు యాగంటి రమేష్**

**అశ్వాపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు య నగంటి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం అశ్వాపల్లి మండల కేంద్రంలో మెస్ గోపాల్ అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం రమేష్ మాట్లాడుతూ బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని, జాతీయత దేశభక్తి పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ఆస్తులను సహజ వనరులను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. సంస్థల ప్రయోజనాలపై కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లను 40 కోట్ల కార్మిక వర్గం హక్కు సమ్మె హక్కు పై దాడికి దిగిందని కార్మిక వర్గం దేశవ్యాప్త నిరసనలు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వాటి అమలను ఆపిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు



పెంచలేదని గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే పర్మినెంట్ చేసి వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న ఇందిరాపార్క్ లో జరుగు ధర్నాను కార్మిక శక్తులు వివిధ రంగాలలో పనిచేస్తున్నటువంటి కార్మిక వర్గం అంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్, రైతు కూలి సంఘం జిల్లా నాయకులు బత్తిని సత్యం, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మెస్ గోపాల్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు అటికం శేఖర్, గ్రామపంచాయతీ కార్మికులు నిట్ట ప్రమీల, కీసర కుమారి, పరమ ఏలియా, కండె ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వారానికొక్క రోజు శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

**10వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ**



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** వారానికి ఒకరోజు శ్రమదానం చేసి మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకుందాం! అగరోగ్యాన్ని కాపాడుకుందామని పదో వాడు కౌన్సిలర్ పద్మ పిలుపునిచ్చారు. శుక్రవారం స్వచ్ఛతా హి సేవ మూడవరోజు కార్యక్రమంలో భాగంగా లక్ష్మీటాకీస్ ఏరియాలోని కోటి వృక్షాల్లో అలాగే ఓపెన్ జిమ్‌లో శ్రమదానం నిర్వహించి ఆమె మాట్లాడారు. ప్రతిఒక్కరు వారానికి ఒక్కరోజు మన ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధి నుండి రక్షణ పొందవచ్చన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెలకొల్పాలంటే మనం భాగస్వామ్యం కావచ్చునని పేర్కొన్నారు. అనంతరం ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇంటింటికి వెళ్ళి హౌసుల్లో, కొబ్బరిచిప్పల్లో, టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి డ్రై డే, ఫ్రైడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిఓ శ్రీనివాస్, ఆర్పి కవిత, ఆశావర్కర్లు భవాని, రాజమణి, సమైక్య గ్రూప్ సభ్యులు హేమలత, రాజేశ్వరి, వెంకటలక్ష్మి, శానిటేషన్ సిబ్బంది శాంత, సందీప్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల గండి పాఠశాలను క్రీడా పాఠశాలగా ప్రకటిస్తాం..





**బహుమతుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే జారే..**

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** పార్కులు గండి ఆశ్రమ పాఠశాలను రానున్న రోజులలో క్రీడా పాఠశాలగా ప్రకటిస్తామని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. మండల స్థాయి పాఠశాలల క్రీడలు గత నాలుగు రోజులుగా పార్కుల గండి ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న విషయం తెలిసిందే కాగా శుక్రవారం క్రీడల ముగింపు రోజు సందర్భంగా ఎంఎల్ ఏ జారే ఆదినారాయణ పాల్గొని క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. అనంతరం ఆయనమాట్లాడుతూ వచ్చే సంవత్సరం జరిగే క్రీడా పోటీలను అశ్వారావుపేట లో మినిస్టేడియం ఏర్పాటు చేసి అక్కడ జరిగేలే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల స్థాయిలో క్రీడలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు 200 కు పైగా గోల్డ్ మెడల్స్ ను ఆయన అందచేశారు. ఈ దిశలోనే గేమ్స్ బాధ్యులుగా వ్యవహరించిన పిఈటి, పిడిలకు స్పెషల్ గేమ్స్ టీషర్ట్ లను బహుకరించారు. తొలుత బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్యతిథిగా విచ్చేసిన ఎంఎల్ ఏ జారే ఆదినారాయణకు ఆశ్రమ పాఠశాలల అధికారి చంద్రమోహన్, విద్యార్థిని, విద్యార్థులు, పిఈటి, పిడిలు, ఉపాధ్యాయులు ఘనంగా పుష్ప గుచ్చాన్ని అందచేసి ఘనంగా స్వాగతం పలికారు.

**సత్తా చాటిన దమ్మపేట హైస్కూల్ విద్యార్థులు**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు



పార్కుల గండిలో జరిగిన మండల స్థాయి పాఠశాలల క్రీడలలో పాల్గొని వారి సత్తా చాటేరు కబడ్డీ జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి సాధించి వాలీబాల్ సీనియర్స్ విభాగంలో రెండొవ బహుమతిని సాధించి విద్యార్థుల సత్తా చాటుకున్నారు..

**20 గోల్డ్ మెడల్స్ ను గెలుచుకున్న అంకం పాలెం విద్యార్థినిలు**

అంకం పాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు పార్కుల గండిలో జరిగిన మండల స్థాయి పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో సీనియర్ కబడ్డీ మొదటి స్థానంలో నిలిచి.. సీనియర్ జూనియర్ వాలీబాల్ రెండొవ స్థానంలో అట్లాటిక్స్‌లో 20 గోల్డ్‌మెడల్స్‌ను సాధించి విద్యార్థినిలు వారి సత్తా చాటుకున్నారు. ఈ సందర్భంగా క్రీడలలో గెలుపొందిన విద్యార్థినీలను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి.శారధ, పిఈటి నాగమణి, ఉపాధ్యాయులు అభినందించారు..

# రామవరం ఐసిడిఎస్ సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం సెక్టార్, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ మాసోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రామవరం నేతాజీ స్కూల్లో ఏర్పాటు చేసిన పోషణ అభియాన్‌లో ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, 10 ,11 వార్డుల కౌన్సిలర్లు మునిగడప పద్మ, భూక్య శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. బాలికల్లో రక్తహీనతను అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పౌష్టికాహారం–దానిలోపం వల్ల జరిగే నష్టాలను బాలికలకు వివరించి



పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే రక్తహీనత నుండి బాలికలు రక్షణ పొంది ఆరోగ్యకరమైన బాలికలుగా పరిణితి పొందుతారని వివరించారు. ఏ ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా రక్తహీనత నుండి రక్షణ పొందుతారో వాటిని ప్రాజెక్టు ద్వారా వివరించారు. అనంతరం బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ద్రౌపతి, అంగన్వాడీ టీచర్స్ డి.నీలవేణి, కల్లూరి రజిత, రమాదేవి, వాణి, ఈశ్వరి, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామ పంచాయతీగా భూపాలపట్నం

**శ్రమకు తగిన గుర్తింపు దక్కింది**

**గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేశాం**

**భూపాలపట్నం (మాజీ) సర్పంచ్ కృష్ణంరాజు**

**పినపాక ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని భూపాలపట్నం గ్రామపంచాయతీకి జాతీయస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు రావడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని భూపాలపట్నం మాజీ సర్పంచ్ కృష్ణంరాజు హర్షం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో వార్డు మెంబర్ల సహకారం, గ్రామస్తుల సహకారం తోనే ఈ అవార్డు సాధించామని తెలిపారు. గ్రామపంచాయతీలో మారుమూల గ్రామాలకు సైతం రహదారులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎంబీఏ చదివి ఉన్నత ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యే సమయంలో గ్రామస్తుల తనను గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. అలాగే ఉప సర్పంచ్ నిట్ట వెంకటేశ్వర్లు డిగ్రీ తోపాటు టీచర్ ట్రైనింగ్ చేసిన అనుభవం ఉండడంతో తను కూడా ఉప సర్పంచిగా



ఎన్నికైనట్లుగా తెలిపారు. వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్ సహకారం అభివృద్ధిలో ఎంతగానో ఉందని చెప్పారు. ఏకగ్రీవమైన పంచాయితీలకు ప్రభుత్వం ప్రకటించినట్లుగా గతంలో డబ్బులు మంజూరు చేసి ఉంటే గ్రామపంచాయతీని మరింతగా అభివృద్ధి చేసే వారమని తెలిపారు.

# జిల్లాస్థాయి టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**ఆతిథ్యానికి సిద్ధంగా ఉన్న శ్రీనివాస్ కాలనీ టెన్నిస్ క్రీడా మైదానం...**

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** పాల్వంచ పట్టణంలో జిల్లా స్థాయి టెన్నిస్ టోర్నమెంట్ ఈనెల 22వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయని జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ టోర్నమెంట్లో ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం, పాల్వంచ , నవభారత్, కేటీపీఎస్ పరిసర ప్రాంతాలు టెన్నిస్ క్రీడాకారులకు ఆహ్వానిస్తున్నారు. ఈ టోర్నమెంట్ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా ప్రారంభం కానున్నదని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాని మొట్టమొదటిసారిగా పాల్వంచ శ్రీనివాస్



కాలని టెన్నిస్ క్రీడా మైదానం ఆతిథ్యం ఇస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటిడిఏ పిఓ బి రాహుల్, జిల్లా ఎస్పీ బిరుదు రాజు రోహిత్ రాజ్, పట్టణ డిఎస్పి సతీష్ , తాసిల్దారు వివేక్, మున్సిపల్ కమిషనర్ దాక్ నాయక్, డి ఈ స్వరూపారాణి, సీఐ వినయ్ కుమార్, ఎస్ఐ సుమన్, టెన్నిస్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొననున్నారని తెలిపారు.

# ప్రజా ఉద్యమాలకు పోతన్న ఆదర్శం – జె. సీతారామయ్య



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు ప్రతిఘటనోద్యమ దళాల మాజీ కమాండర్ పోనక పోతున్న(లక్ష్మ య్య)అనారోగ్యంతో గత రాత్రి హైదరాబాదులో మరణించారని ప్రతిఘటనోద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శ నాయకుడిగా కామ్రేడ్ పోతన్న నిలిచి ఉంటారని సిపిఐ( ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం–వరంగల్ జిల్లాల ఏరియా కమిటీ నాయకులు జె. సీతారామయ్య అన్నారు.సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడిగా పనిచేస్తున్న పోనక పోతన్న (80) తీవ్ర అనారోగ్యంతో హైదరాబాదులో గురువారం రాత్రి మరణించారని తెలిపారు. శుక్రవారం మోకాళ్ళ రమేష్ అధ్యక్షతన పోతన్న సంతాప సభను నిర్వహించారు. ఈ సభలో జే. సీతారామయ్య, మాజీ జడ్పిటీసి మేరెడ్డి వసంత, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు యాకన్న, ఏఐకేఎమ్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యదల్లపల్లి సత్యం, పోతన రాజకీయ గురువైన మేరెడ్డి జనార్దన్ రెడ్డి, కాంగ్రేసు నాయకులు రాంబాబు భౌతిక కాయం వద్ద నివాళి అర్పించి ఆయనతో వారికున్న జ్ఞాపకాలను మననం చేసుకున్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పోతన్న ఇల్లందు మండలం మాణిక్యారం గ్రామానికి చెందినవాడని ఆయన జీవితాంతం పీడిత ప్రజల విముక్తి కోసం పోరా డాడని అన్నారు.గత 40 ఏళ్లుగా విప్లవ ఉద్యమబాటలో ప్రయాణం చేశాడని పేర్కొన్నారు.రహస్య దళాల్లో కమాండర్ గా 15 ఏండ్లు పని చేశాడని ఎన్నో దాడులు, నిర్బంధాలను లెక్కచేయకుండా నిలిచాడని, ఆయన ఆదర్శం అందరికీ అనుచరనియమని అన్నారు.ఎర్రజెండాపై నమ్మ్మక%శీ% దోపిడీ వ్యవస్థపై కోపం, ప్రజలపై అపారమైన ప్రేమగల నాయకుడు పోతన్న అన్నారు. అయన మరణం వృధా కాదని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ,మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ,నాయిని రాజు,సర్పంచ్ మోకాళ్ళ కృష్ణ ప్రజా సంఘాల నాయకులు కిన్నెర రాజన్న, బాబు,దర్మన్న,రామటేంకి అశోక్ కుమార్,రావూరి ఉపేందర్ రావు, సావిత్రి,కొండపల్లి శ్రీనివాసు,లి%శీ%బా తదితరులు పాల్గొన్నారు.

# కేటిపిఎస్ లో టివిఏసి జేఏసీ కమిటీ ఆవిర్భావ సభ..



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ విద్యుత్ సంస్థలో 23,667 మంది ఆర్టిషన్ కార్మికుల కన్వర్షన్ సమస్య చాలా తీవ్రంగా ఉంది. అనేక పోరాటాలు చేసిన తర్వాత కాంట్రాక్ట్ కార్మికులందరికీ రెగ్యులర్ చేస్తామని గత ప్రభుత్వం చెప్పింది. కానీ చివరి క్షణంలో ఆర్టిజన్ అనే పేరుతో ఒక ప్రత్యేకమైన స్టాండింగ్ ఆర్డర్స్ ను తయారుచేసి ఈ 23,667 మందిని మోసం చేశారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఎన్నికలకు ముందు పాదయాత్రలోనూ, అసెంబ్లీలో ప్రభుత్వం రాగానే ఆర్టిజన్స్ అందరినీ ఒకే సంస్థ ఒకే రూల్స్ గా పాత విధానం చట్టంలోకి మారుస్తాం అని చెప్పారు. కానీ ఇప్పటివరకు స్పందించలేదు. కావున తమ సమస్యల పరిష్కారం కోసం మరో పోరాటానికి కలిసి వచ్చే సంఘాలతో తెలంగాణ విద్యుత్ ఆర్టిసిన్స్ జాయింట్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఏసి–జేఏసీ) నీ ఈనెల 15న హైదరాబాద్ లో రాష్ట్ర జేఏసీగా ఏర్పడటం జరిగింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి జేఏసీ కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా కే టి పి ఎస్ నుండి ఈనెల 19 న 1535 యూనియన్ ఆఫీస్ నందు తోట త్రినాథ్ అధ్యక్షతన కలిసి వచ్చిన యూనియన్ల వారితో సమావేశం ఏర్పాటు చేసుకుని కేటీపీఎస్ టివిఏసి జేఏసీ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశం కు రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ బి శంకర్ హాజరవ్వడం జరిగింది. కేటీపీఎస్ టివిఏసి జేఏసీ కమిటీకి చైర్మన్ ఎం నరసింహారెడ్డి, కన్వీనర్ తోట త్రినాథ్, కో చైర్మన్ బి రాములు, ఎన్ రమేష్, కో కన్వీనర్స్ బి మంగీలాల్, ఎస్.రజినిబాబు మిగతా కమిటీ సభ్యులు, ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

# మిడ్ డే మిల్స్ కార్మికుల ఆధ్వర్యంలో ఏచూరి సంతాప సభ





**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) :** మధ్యాహ్న భోజన పథకం కార్మికుల( మిడ్ డే మీల్స్ )యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవం, సీతారాం ఏచూరి సంతాప సభలు తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభం లో అమర వీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలోసీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి,మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుల్తానా పాల్గొని ప్రసంగించారు.ఈ సభలో సంఘం మండల కార్యదర్శి కుమారి, ఐలమ్మ, కనకమ్మ, స్వరూప, అనసుర్య, జయ శాంతమ్మ, వెంకటమ్మ, పగడమ్మా, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కార్మిక కర్షక నేత కారం సంజీవయ్య ద్వితీయ వర్ధంతి

ఇల్లందులోని 21ఏరియా సీపీఎం పార్టీ సీనియర్ నేతకార్మిక, కర్షక, ప్రజల పక్షపాతి కారం సంజీవయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్థానిక లాల్ మహ్మద్ నగర్ 21పిట్ లో ద్వితీయ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా శుక్రవారం ఆయన చిత్ర పటానికి సిపిఎం ఇల్లందు మండల పార్టీ కార్యదర్శి అబ్దుల్ నబి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ స్థానిక సీనియర్ నేత కారం సంజీవయ్య వారి అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సుల్తానా అధ్యక్షతన జరుగగా రాజ మొగిలి, మొలుగు శ్రీనివాస్,భాగ్యలక్ష్మి, రోజా,కారం వనమాల, ఉమాదేవి, రాజమ్మ, స్రవంతి, స్వరూప, ఫయీం పాషా,శాంత, నాగప్రియా, సందీప్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకులకు ముందు చూపులేకనే పెరిగిన నిత్యావసర ధరలు

### భారత జాతీయ మహిళా సమాఖ్య




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** కేంద్రంలో పాలకుల అనుసరిస్తున్న విధానాల వల్లనే పేద మధ్యతరగతి ప్రజలు మూడు పూటలా కడుపునిండా తినే పరిస్థితి లేకుండా పోయిందని భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎం ఎఫ్ ఐ డబ్ల్యు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన మహిళా సమాఖ్య పట్టణ కార్య వర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. విచ్చలవిడిగా నిత్యవసర వస్తువులపై, పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై ధరలు పెంచుతూ సామాన్యులు మోయలేని భారం మోపుతూ రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని సాకుతో విచ్చలవిడిగా ధరలను పెంచుతూ, అదే అంతర్జాతీయ స్థాయిలో కూడా ధరలు తగ్గినప్పుడు ధరలు తగ్గించకుండా సామాన్యులను దోచుకుంటున్నారని అన్నారు. పెరిగిన టమాటా, కూరగాయలు, గ్యాస్, వంటనూనెలు, ఇతర నిత్యవసర ధరలను తక్షణమే తగ్గించే ప్రయత్నాలు చేయాలని లేని పక్షంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ధరలు తగ్గేంత వరకు పోరాటాలు. ఉధృతం చేస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు.కూడలి సంఘమిత్ర,కమటం ఈశ్వరమ్మ, అనసూర్యమ్మ, త్రివేణి, కామిశెట్టి అప్పలమ్మ, మోతే వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# సర్వమానవ సమానత్వాన్ని ఆచారాణాత్మకంగా నెలకొల్పిన సంస్కార్త మొహమ్మద్ ప్రవక్త





### షాధిఖాన చైర్మన్, మజీద్ కమిటీ అధ్యక్షులు ఫయాజ్

### పాల్వంచ లో ఘనంగా జులూస్ ఏ మహమ్మదీ శాంతి ర్యాలీ

**పాల్వంచ, సూర్య(మేజర్న్యూస్) –** సర్వమానవ సమానత్వాన్ని ఆచారాణాత్మకంగా నెలకొల్పిన గొప్ప సంస్కార్త మొహమ్మద్ ప్రవక్త అని స్థానిక షాదిఖనా, ఉర్దు ఘర్ చైర్మన్, జామే మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి ఫయాజ్ ఉల్ హాసన్ అన్నారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించు కొని మీలాదున్నబి సందర్భంగా శుక్రవారం పట్టణంలో భారీ శాంతి ర్యాలి ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. స్థానిక జామే మసీద్ నుండి ప్రారంభమైన శాంతి ర్యాలి అబ్దుల్ కలాం టవర్, శాస్త్రి రోడ్, అప్సరా సెంటర్, రాజీవ్ గాంధీ రోడ్, కూరగాయల మార్కెట్, బస్టాండ్, బిసీఎం రోడ్, అంబేద్కర్ సెంటర్, కె ఎస్ పి రోడ్, నటరాజ్ సెంటర్ ల మీదుగా ప్రదర్శన తిరిగి జామే మసీదుకు చేరుకుంది. శుక్రవారం కావటం తో పట్టణ పరిధి లోని పలు మజీదు లకు చెందిన ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో హాజరై, శాంతి ర్యాలీ లో పాల్గొన్నారు. జామే మసీదు ఇమామ్ మొహమ్మద్ సర్ఫారాజ్ ఆలం ఖాద్రి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా షాదిఖనా, ఉర్దుఘర్ చైర్మన్, జామే మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి ఫయాజ్ ఉల్ హాసన్ మాట్లాడుతూ ఈ నెల 16 నే మొహమ్మద్ మహా ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని జులుసే మొహమ్మదీ శాంతి ర్యాలీ,నిర్వహించాల్సిఉండగా, అదే రోజు వినాయక నిమజ్జనం ఉండటం వల్ల మత సామారస్యానికి ఎలాంటి విఘాతం ఏర్పడకూడదన్న ఉద్దేశ్యం తో తమ ర్యాలీ ని వాయిదా వేసి ఈ శుక్రవారం నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచ విప్లవాల్లో ఆత్భుతమైన విప్లవాన్ని లేవదీసిన మేటి యోధుడని, మూఢ జనాన్ని మహోగ్యనులుగా చేసిన అద్వితీయ సంస్కర్త మొహమ్మద్ ప్రవక్తని అన్నారు. మొహమ్మద్ ప్రవక్త తన జీవితంలో చాలా భాగం విచక్షణారహిత మైన హింసను అరి కట్టడానికే శ్రమించారని అన్నారు. అసలు ఇస్లాం అనే పదమే, ముస్లింలు తమ సరస్వాన్ని భగవంతుడికి అర్పించాలనే అర్ధాన్ని కలిగి ఉందని అన్నారు. సమాజంలో అదమ స్థాయి వ్యక్తులు గా పరిగనించ బడుతున్న వారికి ఉన్నత స్థానం కల్పించిన మహా వ్యక్తి మొహమ్మద్ అన్నారు. అనంతరం మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఖురేషి మాట్లాడుతూ ఇస్లాం మతం సారాంశమే సర్వ మానవాళి ఐకమత్యం ఇట్టి అంశాన్ని ఆచరణలో ప్రపంచ మానవాళికి చూపిన మహనీయుడు మహమ్మద్ ప్రవక్త అని, ప్రతి ముస్లిం మొహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి మార్గంలో పయనించాలని అన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా పరమత సహనం పాటించి, అన్య మతాలను గౌరవించాలని, భిన్నత్వంలో ఏకత్వంలా కలిసి మెలిసి ఉండాలని, అందులోనే మానవత్వం ఉందని అన్నారు. ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరుగకుండా పట్టణ ఎస్ఐ సుమన్ తమ సిబ్బంది తో గట్టి బందోబస్తూ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ఫయాయాజుల్ హాసన్, మొహమ్మద్ ఇబ్రహీం ఖురేషీ, షేక్ మీరా సాహెబ్, ఖాజా అహ్మదుల్లాహ్ హుస్సేని, అక్బర్ అలీ, మొహమ్మద్ సర్ఫరాజ్ ఆలం, మొహమ్మద్ రఫిఉద్దీన్, సయ్యద్ ఖుస్రు అహ్మద్, ఫఖ్రుద్దీన్, ఫారూఖ్ ఖురేషీ, సయ్యద్ రహీం, మస్తాన్ ఖురేషీ, హసీమా ఫాన్సీ కబీర్, మదార్ సాహెబ్, జైనుల్లా బుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 21, సెప్టెంబర్ 2024

# డా॥ విజేందర్‌రావు, గుడివాడ రామలక్ష్మణులు పేర్లు బస్తీలకు పెట్టాలి

**పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్‌సెంటర్‌లో వారి విగ్రహాలు ఏర్పాటు చేస్తాం**

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** పట్టణంలో ఇటీవల మృతిచెందిన అర్థో డాక్టర్ విజేందర్ రావు, నిస్వార్ధ కార్మిక, రాజకీయ నాయకులు గుడివాడ రామ లక్ష్మణులు పేర్లు బస్తీలకు పెట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే రెండవ అత్యంత పేరు గాంచిన చండీఘర్ యూనివర్సిటీలో ఎంఎస్ ఆర్థో పట్టా పొంది కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు విశేష సేవలు అందించి, ప్రవేట్ ఆసుపత్రి ద్వారా ఎంతోమందికి మెరుగైన వైద్యం అందించాడమే కాకుండా రోటరీ క్లబ్ ద్వారా దివ్యాంగులకు కుత్రిమ అవయవాలు ఉచితంగా, కుట్టుమిషన్ల్, చదువుకునే విద్యర్థులకు బల్లలు, కుర్చీలు ఉచితంగా అందించడమే కాకుండా రామచంద్ర కాలేజ్ కి అదనపు కోర్సులు తీసుకురావడంలో విశేష కృషి చేశారని,అదేవిధంగా గుడివాడ రామ లక్ష్మణులు సింగరేణి కార్మికుడిగా, కార్మిక సంఘ నాయకుడిగా, రాజకీయ నాయకుడిగా, ముఖ్యమంత్రితో వ్యక్తిగతంగా మాట్లాడే చనువు ఉన్న ఏరోజు కూడా తన స్వప్రయోజనాల కోసం పని చేయకుండా 13 సంవత్సరాలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడుగా నిజాయితీ గల నాయకుడిగా ఎంఎల్ఏగా అవకాశం వచ్చినా కులం మూలంగా ఎంఎల్ఏగా పోటీచేసే అవకాశం కోల్పోయిన పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడిన వ్యకి అని కొనియాడారు. భవిష్యత్తు తరాల వారికి వీరు చేసిన కృషి, సేవా తెలియజేయాల్సిన భాధ్యత నేటి పాలకులకు ఉందని ఇటువంటి మహోన్నతుల చరిత్ర కనుమరుగు కాకుండా ఉండాలంటే పట్టణంలోని సన్యాసి బస్తీకి...గుడివాడ రామ లక్ష్మణులు వారి బస్తీ అని, విజేందర్ ఇంటి పరిసరాల్లో డా.విజేందర్ రావు బస్తీలని ఏర్పాటు చేయాలని అదేవిదంగా పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో వీరి విగ్రహాలను అన్ని రాజకీయ, కుల సంఘాలను, స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని వీరి విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరునాయక్, బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, దాసరి జైసింగ్, నౌతన్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# బంగారం దొంగతనం కేసులో ఆరుగురు మహిళలకు జైలు శిక్ష




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** బంగారం దొంగతనం కేసులో ఆరుగురు మహిళలకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... జూలూరుపాడు మండలం వెంకన్నపాలెం కు చెందిన జాజిరియా సునీత వేంగనపాలెం క్రాస్ రోడ్డు వద్ద బంగారం షాప్ నడుచున్నది. 2017న అక్టోబర్ 13న బంగారం షాపులో బంగారం కొనేవాళ్ళ రద్దీ ఎక్కువగా ఉన్నది. గుర్తుతెలియని మహిళలు బంగారు నగలు చూసి కొనకుండా వెళ్ళిపోయారు. తనకు అనుమానం వచ్చి సిసి ఫ్టుజి చూడగా ఒకరు దొంగతనం చేసిన వస్తువును మరొకరికి ఇస్తూ అలా మొత్తం అందరు కలిసి వెళ్లిపోయారు. వెండి పట్టీల విలువ రూ 7వేలు చేస్తుంది. వారిని వెతకగా దొరకనందున జూలూరుపాడు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని అప్పటి వరంగల్ జిల్లా నరసింహుల పేట మండలము పకీర తండా బొడ్డు తండాలకు చెందిన గుగులోతు కోబి, భూక్య మంక్తి , భూక్య అంకు, భూక్యా సీత, ఆంగోతు రాజి, లాకావత్ కాళీ లు దొంగతనం చేసి చేసినారని వారి దగ్గర వెండి పట్టీలు రికవరీ చేసి ,దర్యాప్తు అనంతరం ఆరుగురు మహిళలపై కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసారు. కోర్టులో ఏడుగురు సాక్షుల విచారించిన అనంతరము వారిపై నేరం రుజువుగా ఆరుగురు మహిళల కు ఒక్కొక్కరికి ఆరు నెలల జైలు శిక్ష, రూ 500 ల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ ను విశ్వశాంతి నాగలక్ష్మి లు నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ వి. రామమూర్తి,లైజాన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పీ.ఎస్. జూలూరుపాడు పిసి. పీ.ఉపేందర్ రావు లు సహకరించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో అవగాహన**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** సీజనల్ వ్యాధులు,విష జ్వరాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం జూలూరుపాడు మండల కేంద్రం ఎస్సి కాలనీలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతొ సమాచార శాఖ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ఎలా ప్రభలుతాయో పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ కళాజాత నిర్వహించారు.గ్రామ విధుల్లో చెత్త,మురుకి కాలువల్లో నీరు నిలిచి దోమలు, ఈగలు పెరిగి ప్రజలను కుట్టడం, తినే ఆహార పదార్థాలపై వాలడం వల్ల ప్రాణాంతకమైన వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి విషజ్వరాలు ప్రభలుతాయని తెలిపారు.ప్రణాంతక జ్వరాలు, వ్యాధుల వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రజలు సీజనల్ వ్యాధులు, జ్వరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి చుట్టుప్రక్కల మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు.సీజనల్ వ్యాధుల సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం టీం లీడర్ కాంపల్లి బాలు, కృపానందం, ముసా, నరేంద్ర,కుమారి, నీలా, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.



# లాభాల వాటా కార్మికులకు 33 %, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు

**హర్షం వ్యక్తం చేసిన ఐఎన్‌టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్మికులకు లాభాల వాటా 33%తో పాటు కాంట్రాక్టు కార్మికులకు రూ.5 వేలు ప్రకటించడంపై ఐఎన్‌టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి 70.02 మిలియన్ టన్నుల ఉత్పత్తి 37,500 కోట్ల టర్నోవర్‌తో 2388 కోట్ల నికర లాభాలు సాధించిందని, కార్మికుల సమిష్టి కృషి, ప్రభుత్వ సహకారంతో 2388 కోట్ల నికర లాభాలు సాధించిందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రజాపాలనలో 33% అంటే 796 కోట్లు కార్మికులకు చెల్లించనుందని, దీనికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, కోల్‌బెల్ట్, ఎమ్మెల్యేలకు సీ. అండ్ ఎం.డి, ఎన్.బలరాంనాయక్, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి.జనక్‌ప్రసాద్‌కు ఏరియా ఉద్యోగులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**పి.ఆర్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవి**

**పి.ఆర్.టి.యు మండల నూతన కార్యవర్గం ఎన్నిక**





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** పి.ఆర్.టి.యు చంద్రుగొండ మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రవి మాట్లాడుతూ కేవలం నెల జీతాలపై ఆధారపడి జీవిస్తున్న ఉపాధ్యాయులకు ప్రస్తుత పరిస్థితుల్లో సొంత ఇంటి కల నెరవేరడం లేదని, ఇక్కడి ప్రత్యేక పరిస్థితులు ప్రత్యేక చట్టాల దృశ్య భద్రాద్రి జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వం నామినల్ ధరతో ఇళ్ల స్థలాలు కేటాయించాలని, దసరా కానుకగా కనీసం మూడు డీఏ లతో పాటు 40శాతం ఫిట్మెంట్ తో కూడిన పిఆర్సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ఏ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు, సహ అధ్యక్షులు జి సక్రు, కార్యదర్శి ఎస్ నరేష్, మహిళా కార్యదర్శిలు డి సుకన్య, బేబీ, రాణి, మండల గౌరవ అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మాజీ మండల అధ్యక్షులు ఎండి ఆరీఫ్ హుస్సేన్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు ఎంవిఎన్ మూర్తి, వారణాసి వెంకటేశ్వర్లు, ఎండి వాజీదు, బి చంద్రశేఖర్, బి స్వామి, సతీష్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి భారీ వృక్షం ధ్వంసం

**త్రుటిలో తప్పిన ఘోర ప్రమాదం**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణంలో గురువారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో కురిసిన వర్షంతో పాటు పిడుగు పడటంతో ఒక భారీ వృక్షం ధ్వంసం అయింది. స్థానిక సిపిఐ కార్యాలయం పక్కగుండ దొ నెంబర్ బస్తి వైపుకు ఎల్లప్పుడూ జనసంచారం ఉంటుంది. వర్షం తో పాటు పెద్ద శబ్దం చేస్తూ చెట్టుపై పిడుగు పడింది. అయితే ఆ సమయంలో దారి గుండా ఎవరు నడచి వెళ్లకపోవడం తో భారీ ప్రమాదం తప్పిందని అక్కడివారు చెబుతున్నారు.

# లెబర్ కోడ్ ప్రతులను దగ్ధంచేయండి

**– సెప్టెంబర్ 23 న బ్లాక్ డే జయప్రదం చేయండి**

**– కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటి**




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –**
కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23వ తారీకు రాష్ట్ర వ్యాప్తంగా లేబర్ కోడ్ ల ప్రతులను దగ్ధం చేయాలని కార్మిక సంఘాల ఐక్యకార్యచరణ కమిటి పిలుపునిచ్చింది. శుక్రవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు సిఐటియు జిల్లా కార్యాలయంలో సమావేశమైన కార్మిక సంఘాలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. తొలుత సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, బెంగాల్ మాజి ముఖ్యమంత్రి బుద్దదేవ్ భట్టాచార్య, ఐఎఫ్‌టియు నాయకులు ఎల్.విశ్వనాధం మరణంపట్ల సంతాపం ప్రకటించి నాయకులు మౌనం పాటించారు. ఈ నెల 23 న కొత్తగూడెంలో కేంద్ర కార్మికశాఖ కార్యలయం ఎదుట, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు ఎఎల్‌ఓ కార్యలయాల ముందు, మిగిలిన మండలాలలో ఎంఆర్‌ఓ కార్యాలయాల ముందు దర్నాలు చసి లేబర్ కోడ్ ప్రజలను దగ్ధం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎజె.రమేష్, ఎఐఎన్‌టియుసి, జిల్లా అద్యక్షులు జలీల్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, ఐఎఫ్‌టియు నాయకులు ముధుసుదన్ రెడ్డి, సారంగపాణి, సురేష్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికహక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను 2021 సెప్టెంబర్ 23న పార్లమెట్‌లో ప్రవేశపెట్టన రోజును బ్లాక్ డే గా జరిపి కార్మిక పోరాటాలను ఉద్రుతం చేయాలని కోరారు. లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులకు ఉరితాళ్ళు అని పెర్కొన్నారు. పెట్టుబడి దారులకు, యాజమాన్యాలకు లాభాలు సమకూర్చటం కోసమే లేబర్ కోడ్‌లు బిజెపి తెచ్చిందని భాస్కర్ తెలిపారు. ఇప్పటికే ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాల వలన కార్మికుల పనిభద్రత కోల్పోయారని, వేతన భద్రత లేదని శ్రమదోపిడి మరిత పెరిగింజని ఈ చర్యల వలన కార్మికులు తీవ్రస్ధాయిలో నష్టపోతున్నారని కార్మిక సంఘాలు పేర్కొన్నాయి.. కాంట్రాక్టు వ్యవస్ధను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. సరళీకృత ఆర్ధిక విధానాల ఫలితంగా సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని అన్నారు . ఇప్పటికే దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎనిమిది గంటల పని చట్టాన్ని మార్పు చేసి 12 గంటలు 14 గంటలు పని చేయాలని సర్కులర్లు జారీ చేస్తున్నారని కార్మిక సంఘాలు పేర్కొన్నాయి పని గంటల పెంపుదల పని కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించకుండా నిరాకరించడం వేతన భద్రత లేకుండా చేయడం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం లేబర్ కోడ్‌ల ముఖ్యమైన సారాంశంగా ఉందని కార్మిక సంఘాలు తెలిపాయి. కార్మిక హక్కులు రోజురోజుకీ కుదిరించబడుతున్నాయని పని భద్రత అనేటువంటిది కరువైపోతుందని పేర్కొన్నాయి. కనీస వేతనాలు లేకపోవడం ఉన్న వేతన చట్టాలను అమలు చేయకపోవడం ద్వారా యాజమాన్యాలు ఇప్పటికే కోట్ల రూపాయల లాభాలను అర్జిస్తున్నాయని వారి లాభాలను మరింత పెంచడం కోసం ఉన్న కొద్దిపాటి హక్కులను కూడా లేబర్ కోడ్ ల మూలంగా కార్మికులు నష్టపోతున్నారని సంఘాలు పేర్కొన్నాయి. సమస్యల ఐక్య పోరాటాల ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను ప్రతిఘటించాలి విజ్ఞప్తి చేశారు సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న ఐఎఫ్‌టియు నాయకులు ప్రసాద్, చంద్రశేఖర్, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**– హెచ్‌ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –**
మైన్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి కార్మికులకు పని భారాన్ని తగ్గించాలని హెచ్‌ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు మేనేజ్‌మెంట్‌ను కోరారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియా పివికే–5 లో హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైన్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రోజు వేతనం కార్మికుల అభిప్రాయాలు తెలుసుకోకుండా కట్ చేయడం చట్ట విరుద్ధం కాబట్టి ఇట్టి నష్టాన్ని పూరించడం కోసం పేడే రోజు కూడా నార్మల్ డే ఇవ్వలే కార్మికులందరికీ పేడే కల్పించి నష్టాన్ని నివారించాలని కోరారు. సేఫ్టీకి సంబంధించిన పలు విషయాలపై, ఏరియాలో గల వివిధ రకాల డెసిగ్నేషన్ల ఖాళీలను భర్తీ కొరకు సర్ఫేస్ కౌన్సిలింగ్‌లను ఏర్పాటు చేయాలని, యాక్టింగ్‌ల ఆధారంగా అన్ని రకాల డిజిగ్నేషన్లకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. అంతేకాకుండా లాభాల వాటాలో 35 శాతానికి తగ్గకుండా వచ్చే విధంగా హెచ్‌ఎంఎస్ పోరాటం చేస్తుందని, మాయమాటలతో ఓట్లు దండుకున్న మిగతా సంఘాల వైఖరిని ఎండకట్టడం జరిగిందన్నారు. కార్మికులందరూ మిగతా సంఘాల మీద లాభాలవాట గురించి దీపావళి బోనస్ గురించి ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్, బ్రాంచ్ సెక్రెటరీ ఆసిఫ్, సీఎస్పీ పిట్ సెక్రెటరీ పూర్ణచందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ యాకూబ్, పిట్ సెక్రెటరీ షకీల్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్20)మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో పని చేసి బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు విద్యార్ధులు సన్మానించారు. ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎంగా పని చేసిన బానోత్ నామానాయక్, ఉపాధ్యాయులు బీ.రవి, ఎన్.శ్రీరామ్, బీ. నాగమణి, శ్యాంసుందర్, జూనియర్ అసిస్టెంట్ కిషోర్‌రెడ్డి లకు సన్మానం జరిగింది. హెచ్‌ఎం నామానాయక్ సారధ్యంలో ఉసిరికాయలపల్లి ఆశ్రమ ఫలితాలతో పాటు విద్యాలయాన్ని ఆశ్రమంగా తలపించేలా తీర్చిదిద్ది ఉన్నతాధికారుల ప్రసంశలు, అవార్డులు అందుకున్నారు. ఈసందర్భంగా నామా నాయక్ మాట్లాడుతూ అధికారుల ప్రోత్సహం, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్ధుల ఉన్నతే ధ్యేయంగా పని చేసి సత్‌ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంల హెచ్‌ఎం డీ.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు బీ.రాందాస్, జీ.శ్రీనివాస్, జే.రామారావు, ఎం.బాల్‌సింగ్, సోమ్లా తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ ప్రజలకు తడి,పొడి చెత్త పై అవగాహన



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–**
గ్రామ ప్రజలు తమ ఇళ్లలోని చెత్త, వ్యర్ధలను పంచాయితీ కార్యాలయం ద్వారా అందించిన బకెట్ల లొ తడి,పొడి చెత్త వేరు వేరుగా వేసి పారిశుధ్య సిబ్బందికి ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి హరిబాబు గ్రామ ప్రజలకు తెలిపారు.ఆకుపచ్చ బకెట్ లొ తడి ఆహార పదార్ధాలు,కూరగాయలు,పండ్ల వ్యర్ధాలు,బ్లూ బకెట్ లొ ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, వంటి వాటిని వేరు చేసి ఇవ్వాలని సూచించారు. తడి పదార్ధాల ద్వారా ఇంట్లోనే పూల మొక్కలకు, కూరగాయల చెట్లకు ఎరువులు తయారు చేసుకునే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలొ పారిశుధ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళలకు శ్రీమంతం



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–**
మండల పరిధిలోని అనంతారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలొ పోషణ మాసం సందర్భంగా గర్భిణీ మహిళలకు శ్రీమంతం చేసారు. కార్యక్రమంలో అంగన్వాడి జూలూరుపాడు సెక్టార్ సూపరవైజర్ ఎం నాగమణి పర్యవేక్షణలొ 4గురు గర్భిణీ మహిళలకు పసుపు కుంకుమా, పూలు పండ్లు తో శ్రీమంతం చేసారు.గర్భిణీ మహిళలు మాట్లాడుతూ అంగన్వాడీ సూపర్వైజర్, టీచర్ల సమక్షంలో తమకు శ్రీమంతం చేయడం సంతోషం కలిగించిందన్నారు. అనంతరం అంగన్వాడి టీచర్లు బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలొ అంగన్వాడి టీచర్ సుజాత, మహిళలు గడిగ నాగేశ్వరి, ఈసం శ్రీలత, ఈసం మమత, చెట్ల అనిలా తదితరులు పాల్గొన్నారు.

## జెవిఆర్ సిహెచ్‌పిలో మౌలిక వసతులు కల్పించాలి

**– డిజిఎం సోమశేఖర్‌ను కలిసిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజక్**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –**
సింగరేణి కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జెవిఆర్ సిహెచ్‌పిలో మౌలిక వసతులను కల్పించాలని ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజక్, జేవియర్ సిహెచ్ ఫిట్ సెక్రెటరీ నాగేశ్వరరావులు డీజిఎం సోమశేఖర్‌ను కోరారు. శుక్రవారం ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో జేవియర్ సిహెచ్‌పిలో ముఖ్యంగా ఇన్సెంటు, లిఫ్టు, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. దీనికి డీజిఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బ్రాండ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, బట్టి విక్రమార్క, మురళీకృష్ణ, ఉపేంద్ర, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, నాగేందర్, నగేష్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 21 సెప్టెంబర్ 2024

## జీవో నెంబర్ 60 ప్రకారం ఆరోగ్య శ్రీ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలి

**-కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు పర్మినెంట్ చేయాలి**

**-సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్**




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య ట్రస్ట్ లో పని చేస్తున్న వేయి మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ క్యాడర్ ని డిపిఓ క్యాడర్ గా మార్చాలని, జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని సమ్మె చేస్తుంటే,సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ందని,వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం చేయాలని,లేని యెడల సీఐటీయూ అనుబంధ సంఘాల నుండి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ అన్నారు. జిల్లా కలక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్ లో ఆరోగ్య శ్రీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాను బ్రహ్మచారి, కోశాధికారి జిలకర పద్మ,ఉపాధ్యక్షులు ఈసం వెంకటమ్మ, దొడ్డ రవి కుమార్,సహాయ కార్యదర్శి కె.సత్య తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని,వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని,హామీలు అమలు చేయకపోగా సమ్మె లోకి ప్రభుత్వమే నెట్టేసిందని అన్నారు. ఔట్ సోర్సింగ్ విధానం లో కార్మికుల ఖాతాల్లోకి కాంట్రాక్టర్ నుండి జమ కావల్సిన పిఎఫ్, ఇయస్ఐ వాటా జమ కావడం లేదని, ఉద్యోగుల నుండి మాత్రం జమ అవుతున్నాయని అన్నారు.తక్షణమే ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ సమ్మె శిబిరానికి ఆరోగ్య శ్రీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కృష్ణ, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు నాయకత్వం వహించారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా క్రింద రూ 5వేలు ప్రకటించిన ప్రభుత్వం

**-ఇది పోరాటాల ఫలితమేనని తెలిపిన యూనియన్ నాయకులు**

**-వర్షం వ్యక్తం చేసిన ఏఐటియూసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి యాజమాన్యం మరియు తెలంగాణ ప్రభుత్వం 2023 -24 ఆర్థిక సంవత్సరానికిగాను కంపెనీకి వచ్చిన లాభాల నుండి పర్మినెంట్ కార్మికులకు 33% లాభాల వాటాను శుక్రవారం ప్రకటించింది.అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగా,ఐక్య ఉద్యమాల ఫలితంగా మరియు ప్రస్తుతం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సారధ్యంలో గుర్తింపు సంఘం ఏఐటియూసి నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కే రాజకుమార్ కృషితో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఒక్కొక్కరికి సుమారు 25 వేల మందికి రూ : 5000ల చొప్పున ప్రభుత్వం నేడు ప్రకటించింది. దీనిని ఏఐటియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్వాగతిస్తుందని, హార్షం వ్యక్తం చేస్తున్నట్లుగా కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య తెలిపారు. భవిష్యత్తులో కూడా కాంట్రాక్ట్ కార్మికులందరూ ఐక్యంగా ఉండి వేతనాలు పెంచుకోవడంతో పాటు అనేక హక్కులను సాధించుకోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.గుర్తింపు సంఘం సహకారంతో భవిష్యత్తులో మరిన్ని ఫలితాలను సాధించడానికి ఏఐటియుసి సిద్ధంగా ఉందని తెలిపారు.

## అప్ గ్రేడ్ అయినా అంగన్ వాడి టీచర్స్ పూర్తిజీతం చెల్లించాలి

**-కలెక్టర్ కార్యాలయం సిఐటియూ ముందు ధర్నా**




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )-** మినీ టీచర్స్ నుంచి మెయిన్ టీచర్ గా అప్ గ్రేడ్ అయిన అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతం రూ 13,650 పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అప్ గ్రేడ్ అయిన అంగన్వాడి కేంద్రాలకు హెల్పర్లను నియమించాలని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ హెల్పర్ పోస్టులను భర్తీ చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగిన ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి పద్మ మాట్లాడారు. ప్రభుత్వం మాయమాటలు చెప్పి అంగన్వాడీ టీచర్లను మోసం చేస్తుందని విమర్శించారు.మినీ టీచర్స్ నుమెయిన్ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేసి తొమ్మిది నెలలు పూర్తిఅయింది. ఐదు నెలలు మెయిన్ టీచర్ తోసమాన జీతం చెల్లించారు. నాలుగు నెలలు మినీ జీతం వచ్చినది . ఒకసారి మినీ జీతం ఒకసారి మెయిన్ జీతం వస్తుంది. ఇలా రావడం వల్ల అప్ గ్రేడ్ అయినా టీచర్స్ ఇబ్బందులు పడుతున్నారు. అప్ గ్రేడ్ చేసిన టీచర్సఅందరికి సక్రమంగా ప్రతి నెలా జీతం రూ.13650లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఆఫ్ గ్రేడ్ అయిన టీచర్స్ కు సెలవులు అమలు చేయాలని, అలాగే బి ఎల్ ఓ డ్యూటీలు నుండి హెల్పర్స్ లేనివారిని, అనారోగ్యంతో వున్నవారిని వ్నినహాయించాలని విజ్ఞప్తిచేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ రూ2 లక్షలు, హెల్పర్ కు రూ 1లక్షఅమలు చేసే జీవోను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొత్త జీవో ఇవ్వాలని మంత్రిని ఎప్పుడు కలిసిన త్వరలో ఇస్తాం త్వరలో ఇస్తామని వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారని వాయిదాల పర్వానికి శుభం కార్డు పలకాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం రూ 26వేలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక ప్రాథమిక విద్యను అమలు చేయాలని నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. కేంద్రంలో బిజెపి విధానాలను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు .సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిర్వహించే పోరాటాల్లో భాగస్వాములు కావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఈ సం వెంకటమ్మ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎజే రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి కుమార్ సహాయ కార్యదర్శి కే సత్య అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు కృష్ణవేణి మరియ రాణి, బానుశ్రీ, ఆదిలక్ష్మి, కృష్ణవేణి, సావిత్రి, అరుణ ,జయ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వింత పత్రాన్ని ఐసిడిఎస్ డిడబ్ల్యుఓ విజేత కి అందజేశారు. సమస్యలపై స్పందిస్తూ బి డబ్ల్యు మాట్లాడుతూ సమస్యలన్నింటిని ఐసిడిఎస్ కమిషనర్ కి తెలియజేస్తామని పూర్తి జీతం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హెల్పర్లు లేని అనారోగ్యంగా ఉన్నటువంటి వారికి బిఎల్ఓ డ్యూటీలు మినహాయించే విధంగా కలెక్టర్ నుంచి అనుమతి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఉమా మహేశ్వరరావు..

**-క్లబ్ ఆధ్వర్యంలో వేదపండితులు కామవరపు విజయమారుతి శర్మకు ఘన సన్మానం..**





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం మండల కేంద్రంలోని మల్లారం రైతు వేదిక లో గురువారం సాయంత్రం అంగరంగ వైభవంగా లయన్స్ క్లబ్, పలు రాజకీయ పార్టీల ప్రముఖులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. క్లబ్ నూతన కమిటీ లో భాగంగా అధ్యక్షులుగా అంకత ఉమామహేశ్వరరావు, సెక్రటరీగా రాచూరి వేణుగోపాలరావు, కోశాధికారిగా పసుమర్తి ముక్తేశ్వరరావు లను ప్రధాన కమిటీగా క్లబ్ సభ్యులుగా కక్కిరాల రమేష్, దారా శ్రీనివాసరావు, దారా మాధవరావు, పసుమర్తి వీరేశ్వరరావు, గొంది మురళి లను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన క్లబ్ అధ్యక్షులు అంకత ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే దిశలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ద్వారా నే సేవ చేసే భాగ్యం లభిస్తుందన్నారు. తనకు స్వతహాగే సేవ తత్త్వం ఎక్కువని స్వచ్ఛంద సేవ కార్యక్రమలు చేసి ప్రజలకు సేవ చేసినప్పుడే ఆనందం తో కూడిన అనుభూతి కలుగుతుందని తెలిపారు. ఇటీవల కంటి పరీక్షల శిభిరాన్ని నిర్వహించి 20 మంది కి కంటి ఆపరేషన్ లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ప్రభాకర్ రెడ్డి యారాల, సత్తుపల్లి లయన్స్ ఉన్నత స్థానాలా ప్రముఖులు, విశిష్ట అతిధిలు సి హెచ్ వి శివప్రసాద్, డిస్ట్రిక్ట్ కేబినెట్ ట్రెజరర్ తుమ్మలూరి మురళీధర్ రెడ్డి, కో ఆర్డినేటర్ గంద్ర సోమి రెడ్డి, కోడె సతీష్ కుమార్, జోన్ చైర్మన్ తోట రమేష్ బాబు, మాస్టర్ అఫ్ శర్మనీ జంగా సత్యన్నారాయణ,మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, ప్రోగ్రాం చైర్మన్ దారా యుగంధర్,మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, యర్రగోర్ల రాధాకృష్ణ, యువనాయకుడు చామార్తి గోపిశాస్త్రి, ఉద్యమనేత ముళ్ళాపూడి వెంకటేశ్వరరావు,ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి రామ భద్రం, చిన్నశెట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేదంపండితులు విజయమారుతి శర్మ కు ఘన సన్మానం**

జాతక విభాగంలో విశిష్ట సేవలు అందించిన అంతర్జాతీయ అవార్డు గ్రహీత స్మార్త విద్యాభూషణ, డాక్టర్ శ్రీ కామవరపు విజయమారుతి శర్మ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు, ఈ సందర్భంగా వేదపండితులు కామవరపు విజయమారుతి శర్మ మాట్లాడుతూ తన బ్రతిభ ను వివిధ కళల లో గుర్తించి ఇరు రాష్ట్రాల నుండి అవార్డులు, బిరుదులు అందుకోవడం ఆనందముగా ఉందన్నారు. ఈ క్రమంలోనే నా సేవలు గుర్తించి సన్మానం నిర్వహించిన లయన్స్ క్లబ్ వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేసే సేవలలో తాను కూడా భాగస్వామ్యం వహిస్తానన్నారు.